48 గంటలపాటు మద్యం అమ్మకాలు బంద్



అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అన్ని మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలను ఈ నెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు మూసివేయాలని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సుధీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల మూడో తేదీన ఓట్ల లెక్కింపు రోజున కూడా వీటిని మూసివేయాలని ఆదేశించారు.



రావికమతం కాటా వద్ద ఆందోళన చేస్తున్న చెరకు రైతులు

చెరకు తరలింపులో తీవ్ర జాప్యం

కాటాల వద్ద రోజుల తరబడి రైతులు నిరీక్షణ

- ఎండకు ఎండిపోతున్నదని ఆందోళన
- ఫ్యాక్టరీ నుంచి సకాలంలో కాటాల వద్దకు రాని లారీలు
- యాజమాన్యం తీరుపై ఆగ్రహం

రావికమతం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): గోవాడ షుగర్ ఫ్యాక్టరీ అధికారుల తీరుతో చెరకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలాల్లో నరికిన చెరకును బండ్లు, ట్రాక్టర్లతో కాటాల వద్దకు తీసుకువచ్చిన రైతులు రోజుల తరబడి వేచి వుండాల్సి వస్తున్నది. ఫ్యాక్టరీకి చెరకు తరలించడానికి లారీలు రాకపోవడమే ఇందుకు కారణమని రైతులు చెబుతున్నారు. మండల కేంద్రం రావికమతంలోని చెరకు కాటా నుంచి నాలుగు రోజులుగా చెరకు తీసుకెళ్లడంలేదు. దీంతో కాటా వద్ద సోమవారం రైతులు ఆందోళనకు దిగారు. శనివారం నుంచి చెరకు బండ్లుతో కాటా వద్ద పడిగాపులు పడుతున్నామని వాపోయారు. చెరకును కాటా వద్దకు తీసుకువచ్చిన 12 గంటల్లోగా తూకం వేసి, ఫ్యాక్టరీకి తరలించాలని, కానీ మూడు రోజుల నుంచి చెరకును కాటా వేయకపోవడంతో ఎండకు ఎండిపోయి తూకం, రస నాణ్యత తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెరకు తరలింపులో తీవ్ర జాప్యంపై కాటా సిబ్బందిని అడిగితే.. ఫ్యాక్టరీ నుంచి లారీలు రాలేదని చెబుతున్నారని, ఫ్యాక్టరీ అధికారులకు ఫోన్లు చేస్తే స్పందించడంలేదని రైతులు ఆర్లే గణేశ్, బూరే రాజు, ఆర్లే గోవింద, గొర్లె చిన్న, పోలిన సత్తిబాబు, గఱ్ఱెడ్డి రాజశేఖర్, ఉగ్గిన శ్రీను తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరకు సాగు భారమై నష్టాలు చవిచూస్తున్నామని, ఫ్యాక్టరీ మనుగడ కోసమే చెరకు సాగు చేస్తున్నామని, అయినా సరే యాజమాన్యం పట్టించుకోవడంలేదని రైతులు ధ్వజమెత్తారు. కాగా రావికమతం కాటా నుంచి చెరకు తరలింపులో తీవ్ర జాప్యంపై ఫ్యాక్టరీ అధికారులను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా, రవాణా చార్జీల బకాయిలు పేరుకుపోవడంతో లారీలను పంపడానికి యజమానులు నిరాకరిస్తున్నారని, అయినప్పటికీ సాయంత్రం లోగా రావికమతం కాటా వద్దకు ఒక లారీని పంపుతామని చెప్పారు. ఎట్టకేలకు సాయంత్రం ఒక లారీ రావడంతో సుమారు 20 టన్నుల చెరకును కాటా వేసి, ఫ్యాక్టరీకి పంపారు. ఇంకా 50 టన్నులకు పైగా చెరకు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లపైనే వుంది.

హోరా హోరీగా ఎమ్మెల్సీ పోరు

- ముగ్గురి మధ్య ప్రధాన పోటీ
- రఘువర్మకు కొన్ని ఉపాధ్యాయ సంఘాలు, టీడీపీ, జనసేన మద్దతు
- గాదె శ్రీనివాసులునాయుడు, కోరెడ్ల విజయగౌరిలకు మరికొన్ని సంఘాల సంఘీభావం
- నేటి సాయంత్రంతో ముగియనున్న ప్రచారం
- 27న పోలింగ్



పాకలపాటి రఘువర్మ



శ్రీనివాసులు నాయుడు



కోరెడ్ల విజయగౌరి

విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. బరిలో పది మంది అభ్యర్థులు ఉండగా ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. సుంకరి శ్రీనివాసరావు అనే అభ్యర్థి పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు ఐదారు రోజుల క్రితం ప్రకటించారు. ఆయన రఘువర్మకు మద్దతు పలికారు. కాగా సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మకు మద్దతుగా కొన్ని ఉపాధ్యాయ సంఘాలతో పాటు టీడీపీ, జనసేనలు ప్రచారం చేస్తున్నాయి. గతంలో ఎప్పుడూ రాజకీయ పార్టీలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ప్రకటించడం గానీ, నేరగా ప్రచారం చేయడం గానీ జరగలేదు. అయితే రఘువర్మ కొంత తెలుగుదేశం పార్టీకి సన్నిహితంగా ఉండేవారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల పరిధిలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులంతా ఉపాధ్యాయ ఓటర్లను కలిసి రఘువర్మకు మద్దతు కోరుతున్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గానికి టీడీపీ పరిశీలకులను కూడా నియమించింది. మరో అభ్యర్థి

... మిగతా 8వ పేజీలో

పచ్చదనానికి పెద్దపీట



(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

పచ్చదనం పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. హరితాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సామాజిక అటవీ విభాగం అధికారులు ప్రణాళికలను అమలు చేస్తున్నారు. రహదారుల పక్కన, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇళ్ల కాలనీల ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఇందుకోసం రానున్న వివిధ నర్సరీల్లో 34.8 లక్షల మొక్కలు పెంచడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

- భారీఎత్తున మొక్కలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయం
- సామాజిక అటవీ విభాగం ప్రణాళికలు
- ఈ ఏడాది 34.8 లక్షల మొక్కల పెంపకం లక్ష్యం
- రహదారులు, ఇతర ఖాళీ స్థలాల్లో నాటడానికి ఏర్పాట్లు

రాష్ట్రంలో ప్రస్తుతం 23 శాతం విస్తీర్ణంలో మాత్రమే పచ్చదనం (అడవులు, చెట్లు) వుంది. రానున్న కాలంలో దీనిని 45 శాతానికి పెంచడానికి ప్రభుత్వం పలు రకాల చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో సామాజిక వనాల ద్వారా పచ్చదనం పెంపొందించేందుకు జిల్లా సామాజిక అటవీ విభాగం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గత ఏడాది ఎన్‌టీపీసీ సౌజన్యంతో పలు మండలాల్లో 80 వేల మొక్కలు నాటించారు. అనకాపల్లి, చోడవరం, దేవరాపల్లి, కె.కోటపాడు, మాడుగుల మండలాల్లో రహదారులకు ఇరువైపులా 100 కిలోమీటర్ల పొడవున కానుగ, నేరేడు, మద్ది, నల్లమద్ది, తెల్లమద్ది, వేప, గంగిరావి, సీమ బాదం వంటి మొక్కలు వేశారు. అనకాపల్లి మండలం కోడూరు, శంకరంలోని ఏపీఐఐసీ పారిశ్రామిక ప్రాంతం, టిడ్కో కాలనీల పరిసరాల్లో సైతం సామాజిక వనాల అభివృద్ధి పనులు చేపట్టారు.

ఈ ఏడాది 34.8 లక్షల మొక్కల పెంపకం

హరితాంధ్రప్రదేశ్ రూపకల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం ఇస్తున్నది. ఒకవైపు అడవుల విస్తీర్ణం పెంచడంతోపాటు రహదారులకు ఇరువైపులా, పాఠశాలల ఆవరణలు, చెరువులు/ కాలువల గట్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీ ప్రదేశాలు, సముద్ర తీర ప్రాంతాల్లో మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా 2025-26 సంవత్సరంలో సామాజిక అటవీ విభాగం ఆధ్వర్యంలో 34.8 లక్షల మొక్కలు నాటించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అనకాపల్లి, కశింకోట, అచ్యుతాపురం, సబ్బవరం, కె.కోటపాడు, చీడికాడ, మాడుగుల, చోడవరం, బుచ్చెయ్యపేట, రోలుగుంట, రావికమతం, కోటవురట్ల, ఎస్.రాయవరం, నక్కపల్లి, మాకవరపాలెం మండలాల్లో గ్రామీణ రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటనున్నారు. ఇంకా ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ నిధులతో 40 వేల మొక్కలను 37 కిలోమీటర్ల మేర రహదారులకు ఇరువైపులా నాటించనున్నారు.

సామాజిక అడవుల పెంపకంలో భాగంగా తుప్పల తొలగింపు, గోతుల తవ్వకం పనులు జరుగుతున్నాయని జిల్లా సామాజిక అటవీ విభాగం డీఎఫ్ఓ జి.లక్ష్మణ్ తెలిపారు. ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ నిధులతో గత ఏడాది నాటిన మొక్కలకు సంరక్షణ పనులు చేపడుతున్నామన్నారు. సాధారణ ప్లాంటేషన్ ప్రోగ్రాం కింద 1.6 లక్షల మొక్కలు పెంచనున్నట్టు పేర్కొన్నారు. పరిశ్రమలు, ఇతరత్రా ప్రైవేటు వ్యక్తులకు కలెక్టర్ నిర్ణయించిన ధరకు విక్రయించేందుకు 10 లక్షల కొబ్బరి మొక్కలు సిద్ధంగా వున్నాయి.



జి.లక్ష్మణ్, డీఎఫ్ఓ, సామాజిక అటవీ విభాగం

అక్రమ కట్టడాల కూల్చివేతలో అధికారులు పక్షపాతం

- పత్రికల్లో కథనాలు వచ్చిన భవనాలు మాత్రమే నేలమట్టం
- మిగిలిన వాటి జోలికి వెళ్లకపోవడంపై పలు అనుమానాలు





సుందరయ్యపేటలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు. (ఇన్‌సెట్‌లో) అచ్చియ్యపేట గ్రామకంఠంలో నిర్మించిన షాపులు. రెవెన్యూ సిబ్బంది వీటిని తొలగించలేదు.

కొత్తూరు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన భవనాలను తొలగించే విషయంలో రెవెన్యూ అధికారులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చిన కట్టడాలను మాత్రమే కూల్చివేసి, మిగిలిన వాటి జోలికి వెళ్లడంలేదు. దీంతో రెవెన్యూ సిబ్బంది తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అనకాపల్లి మండలం సీతానగరం గ్రామ రెవెన్యూ సర్వే నంబర్లు 511, 523/1లో (సుందరయ్యపేట పంచాయతీ అచ్చియ్యపేట) పేదల కోసం ఇళ్ల స్థలాల లేఅవుట్ వేశారు. కొంతమందికి స్థలాల పట్టాలు కూడా ఇచ్చారు. కొన్ని స్థలాలు మిగిలాయి. దీంతో

... మిగతా 8వ పేజీలో

అక్రమ నిర్మాణం తొలగింపులో హై డ్రామా

ప్రభుత్వ స్థలంలో వైసీపీ నేత సోదరుడి భవనం

- హైకోర్టు ఆదేశాలతో కూల్చివేతలు ప్రారంభించిన తహసీల్దార్
- రెండున్నర గంటల తరువాత హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు
- కూల్చివేత పనులు నిలుపుదల



భవనం శ్లాబ్ కూల్చివేస్తున్న సిబ్బంది

నర్సీపట్నం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శారదా నగర్ మెయిన్ రోడ్డులో వైసీపీ నాయకుడు కర్రి శ్రీను సోదరుడి భవనం కూల్చి వేతలో హై డ్రామా నడిచింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు తహసీల్దార్ రామారావు సోమవారం ఉదయం భారీ పోలీస్ బందోబస్తుతో భవనం కూల్చివేత పనులు మొదలుపెట్టారు. రెండున్నర గంటల్లో పైఅంతస్థు శ్లాబ్, రెండు దుకాణాల గోడలు, ప్రహరీ గోడ కూల్చివేశారు. ఇంతలో హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు రావడంతో పనులు ఆపేసి అక్కడి నుంచి వెళ్లి పోయారు. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి.

పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు కర్రి శ్రీనివాసరావు సోదరుడు సత్యనారాయణ 2012లో శారదానగర్ మెయిన్ రోడ్డులో బలిఘట్టం ప్రాంతానికి చెందిన శెట్టి సత్యవతి నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు షాపులు, మొదటి అంతస్థులో నివాస గృహం ఉన్న భవనం కొనుగోలు చేశారు. అయితే భవనం నిర్మించిన స్థలంలో 48 గజాలు సర్వే నంబరు 117లోని ప్రభుత్వ స్థలంలో ఉందని, అందువల్ల భవనాన్ని కూల్చివేయాలంటూ ఈ నెల 11న హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందంటూ తహసీల్దార్ రామారావు సోమవారం ఉదయం రెవెన్యూ సిబ్బందితోపాటు పోలీసు బందోబస్తుతో భవనం వద్దకు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేశ్, మునిసిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన నాయుడు తదితరులు

... మిగతా 8వ పేజీలో

హరహర మహాదేవ!

మహాశివరాత్రి వేడులకు ముస్తాబవుతున్న శైవక్షేత్రాలు



నర్సీపట్నంలోని బలిఘట్టంలో బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం

మహాశివరాత్రి ఉత్సవాలకు జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబవుతున్నాయి. బుధవారం నుంచి మూడు రోజులపాటు వేడుకలు నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాంబిల్లి మండలంలో అతి పురాతన శైవక్షేత్రమైన పంచదార్లలోని ఉమాధర్మలింగేశ్వరస్వామి, రాధామాధవస్వామి ఆలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధంమైంది. రావికమతం మండలం కల్యాణపులోవలో పోతురాజుబాబు, పెద్దింటమ్మ ఉత్సవాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంకా చోడవరంలోని స్వయంభూ గౌరీశ్వరాలయం, నర్సీపట్నంలోని బలిఘట్టం బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం, గొలుగొండ మండలం పాతమల్లంపేటో ఉమాధారమల్లేశ్వరస్వామి ఆలయంతోపాటు జిల్లాలోని పలు శైవక్షేత్రాలు మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్నాయి.



రాంబిల్లి మండలం పంచదార్లలో ఉమాధర్మలింగేశ్వరస్వామి ఆలయం

- 8వ పేజీలో

రవాణా, ట్రాఫిక్ వ్యవస్థల మెరుగుకు ఉమ్టా

వీఎంఆర్‌డీఏ పరిధిలో యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ఏర్పాటు

- ప్రభుత్వం ఉత్తర్వులు
- సభ్యులుగా ఆర్టీసీ ఎండీ, రవాణా శాఖ కమిషనర్, మూడు జిల్లాల కలెక్టర్లు, వీఎంఆర్‌డీఏ కమిషనర్, వాల్తేరు డీఆర్ఎం, సిటీ పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): **విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) పరిధిలో ట్రాఫిక్, రవాణా వ్యవస్థలను ఏకతాటిపైకి వచ్చి సమస్యలను ఉమ్మడిగా పరిష్కరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఉమ్టా) పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది.**

వీఎంఆర్‌డీఏ 6,501.65 చ.కి.మీ. పరిధిలో విస్తరించి ఉంది. విశాఖ జిల్లాలో రైలు, రోడ్డు, విమాన, జల రవాణా వ్యవస్థలు ఉన్నాయి. నగరం విస్తరిస్తోంది. వాహనాలు పెరుగుతున్నాయి. దాంతో పాటు ప్రమాదాలు అధికమవుతున్నాయి. ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. దీని పరిష్కారానికి పోలీస్ యంత్రాంగం పనిచేస్తోంది. పాలనాపరంగా రహదారుల విస్తరణ పనులను జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ చూసుకుంటున్నాయి. నగరం మధ్య నుంచి జాతీయ రహదారి వెళుతోంది. భారీ సరకు రవాణా వాహనాల ప్రయాణం వల్ల హైవే రద్దీగా ఉంటోంది. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అవుతోంది. కొత్త అంతర్జాతీయ విమానాశ్రయాన్ని భోగాపురంలో నిర్మిస్తున్నారు. విశాఖ నుంచి 45 కి.మీ. జాతీయ రహదారిపై ప్రయాణిస్తే తప్ప అక్కడకు చేరుకునే మార్గం లేదు. గంటలో చేరాల్సిన సమయం అంతకు రెట్టింపుగా ఉంటోంది. ఈ సమస్యల పరిష్కారానికి పోలీస్, జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, హైవే అథారిటీ...ఎవరికి వారు కాకుండా సంబంధిత సంస్థలన్నీ ఒక గొడుగు కింద పనిచేస్తే బాగుంటుందని వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్ ప్రభుత్వానికి లేఖ రాయగా దానిని పరిశీలించి ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉమ్టా ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. దీనికి కమిటీని ఏర్పాటుచేసింది. పురపాలన పట్టణాభివృద్ధి సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్‌గా ఉండే ఈ కమిటీలో ఆర్థిక శాఖ సెక్రటరీ, వీఎంఆర్‌డీఏ కమిషనర్, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల కలెక్టర్లు, ఈపీడీసీఎల్ సీఎండీ, జీవీఎంసీ కమిషనర్, విశాఖ సిటీ పోలీస్ కమిషనర్, విజయనగరం మునిసిపల్ కమిషనర్, ఎలమంచిలి మునిసిపల్ కమిషనర్, నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్, ఏపీఎస్ఆర్టీసీ ఎండీ, వాల్తేరు డీఆర్ఎం, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సెక్రటరీ, రవాణా శాఖ కమిషనర్, మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీలను సభ్యులుగా, ఏయూ, జేఎన్‌టీయూ, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీల నుంచి ఒక్కొక్కరు చొప్పున ముగ్గురిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వీరంతా వీఎంఆర్‌డీఏ పరిధిలో ఏకీకృత రవాణా వ్యవస్థ ఏర్పాటుకు యత్నిస్తారు.

నూకాంబిక అమ్మవారి జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి

- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఎమ్మెల్యే కొణతాల వినతి

. 8లో

రాణాలో ఇంటర్ ప్రశ్నపత్రాలు భద్రం

నక్కపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మార్చిలో జరగనున్న ఇంటర్ పరీక్షల ప్రశ్నపత్రాలు సోమవారం నక్కపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. ఇంటర్మీడియట్ బోర్డు కేటాయించిన కోడ్‌ల ఆధారంగా కళాశాల అధ్యాపకులు ఈ ప్రశ్నపత్రాలున్న ఇనుప పెట్టెలను ప్రిన్సిపాల్ శ్రీదేవి స్వాధీనపర్చుకుని పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఈ ఏడాది స్థానిక జూనియర్ కళాశాలలో 446 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాస్తారని చెప్పారు. సీసీ కెమెరాల నిఘా నడుమ పరీక్షలు జరుగుతాయని ప్రిన్సిపాల్ శ్రీదేవి చెప్పారు.

నూకాంబికా ఆలయంలో వంటశాల ప్రారంభం



వంటశాలను ప్రారంభిస్తున్న దాత కర్రి ధనరెడ్డి

ఎలమంచిలి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని నూకాంబికా అమ్మవారి ఆలయంలో నిర్మించిన వంటశాలను సోమవారం ఆర్థిక సాయం చేసిన దాత కర్రి ధనరెడ్డి ప్రారంభించారు. ఈ వంటశాలను రూ. మూడు లక్షలతో ధనరెడ్డి నిర్మించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు శెలంశెట్టి లక్ష్మీనారాయణ, అర్రెపు నాగ త్రినాథ గుప్తా, గంధం శివ, వీసం రామకృష్ణ, స్థానికులు పిల్లా త్రినాథ్, రాము, ఏబీఎల్.రాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో చేతి బోర్లకు మరమ్మతులు

ఎలమంచిలి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీలో వేసవి ముందస్తు చర్యల్లో భాగంగా చేతి బోర్లకు మరమ్మతు పనులను మునిసిపల్ అధికారులు చేపట్టారు. మునిసిపల్ ఏఈ గణపతి సుబ్బారావు పర్యవేక్షణలో సోమవారం పట్టణంలోని ధర్మవరంలో చేతిబోర్లకు మరమ్మతులు చేశారు. ఇప్పటి వరకూ 9 చేతి బోర్లను పునరుద్ధరించినట్టు అధికారులు తెలిపారు.

ఇద్దరు డ్వాక్రా సభ్యులను తొలగించాలని వినతి

మునగపాక, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పొదుపు, అప్పు చెల్లించడంలో నిబంధనలు పాటించని ఇద్దరి సభ్యులను వెంటనే తొలగించాలని చూచుకొండ గ్రామానికి చెందిన గణేష్ ఎస్ఎల్‌జీ సభ్యులు సోమవారం వెలుగు ఏపీఎం బాలరాజుకు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై గణేష్ ఎస్ఎల్‌జి గ్రూపు అధ్యక్ష, కార్యదర్శులు ఆడారి రామలక్ష్మి, కాండ్రేగుల తులసి తదితరులు మాట్లాడుతూ ఇదే గ్రూపునకు చెందిన కర్రి కోటిలక్ష్మి, పెంటకోట సరోజినిలు తీసుకున్న డ్వాక్రా అప్పు చెల్లించడంలో నిర్లక్ష్యం చేశారన్నారు. పలువురు పెద్దలు దృష్టికి తీసుకు వెళ్లగా తీవ్ర జాప్యం చేసి చెల్లించారన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని వారిద్దరిని మినహాయించి మిగిలిన తొమ్మిది మందికి రుణం ఇవ్వాలని తీర్మానం చేయగా వెలుగు సీసీ నిర్మల సంతకం చేయలేదన్నారు. గ్రూపు నుంచి వారిని తొలగించి కొత్త రుణం ఇవ్వాలని కోరారు.

హరిపాలెంలో ఘనంగా శంకరుని అంబలం పూజ

అచ్యుతాపురం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): శివుని అంబలం పూజ ఆదివారం రాత్రి హరిపాలెంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శంకరునికి రుద్రాభిషేకం చేశారు. శివమాలధారణ చేసిన భక్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకంపై అవగాహన

అచ్యుతాపురం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పెరటి తోటల పెంపకంపై మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. పెరటి తోటల పెంపకంలో చీడపీడల నివారణ, ఆరోగ్యకరమైన పంటలు పండించే విధానం, జీవామృతం, ఘనజీవామృతం తయారీ విధానాలను వివరించారు. మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు శివలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శ్రీనివాస్, ఎస్. పద్మ, కరణం వెంకటరమణ, కారుకుండి వరలక్ష్మి పాల్గొన్నారు.

నేడు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎలమంచిలి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ టౌన్ ఫీడర్ లైను నిర్వహణ పనులు నిమిత్తం మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని మిలట్రీ కాలనీ, కొత్తపేట, యానాద్రి కాలనీ, ప్రధాన రోడ్డు, ద్వారకానగర్, నెహ్రూనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

నక్కపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భావనారుషి శూలాల మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం ప్రభ ఊరేగింపు అట్టహాసంగా జరిగింది. థింసా నృత్యం, కొమ్ము డాన్స్, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా అలరించాయి.

గంజాయి సేవిస్తున్న ఆరుగురి అరెస్టు

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడ్డరోడ్డు సమీపంలో ఉన్న తోటలో సోమవారం గంజాయి సేవిస్తున్న ఆరుగురి వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుంచి 50 గ్రాముల గంజాయి ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ విభీషణరావు తెలిపారు. కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్టు సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకున్నామన్నారు. పట్టుబడిన ఆరుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

బొలిశెట్టి అప్పారావుకు మాజీ ఎమ్మెల్యేల నివాళి



ఎస్.రాయవరంలో బొలిశెట్టి అప్పారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కరణం ధర్మశ్రీ తదితరులు

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతి చెందిన బొలిశెట్టి అప్పారావు సంతాప సభ సోమవారం ఎస్.రాయవరంలో నిర్వహించారు. మండల వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు ఇంటి వద్ద జరిగిన సంతాప సభలో మాజీ ఎమ్మెల్యేలు యూవీ రమణమూర్తిరాజు (కన్నబాబు), కరణం ధర్మశ్రీ, కంబాల జోగులుతోపాటు పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పారావు ఆయన చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, వైసీపీ నాయకుడు వీసం రామకృష్ణ, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ, పల్లెల జగ్గారావు, కోన అప్పలరాజు, తదితర నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఎలమంచిలి హైస్కూల్‌లో విద్యార్థులతో పనులు

నీటిని మోసిన విద్యార్థులు

మిడ్డేమీల్స్ నిర్వాహకులు చేయాల్సిన పనులను విద్యార్థులతో చేయించిన టీచర్లు

మండిపడిన తల్లిదండ్రులు



రైల్వే స్టేషన్ రోడ్డులో సైకిల్‌పై స్కూలులోకి బిందెతో నీళ్లు పట్టుకెళ్లుతున్న విద్యార్థి



స్కూలులోని బిందెతో నీటిని తీసుకువెళుతున్న మరో విద్యార్థి

ఎలమంచిలి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బిందెలతో నీరు మోశారు. సోమవారం మండుటెండలో విద్యార్థులతో నీటిని మోయించిన ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులపై తల్లిదండ్రులు మండిపడ్డారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఒకే ఆవరణలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అయితే ఈ స్కూలులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హెచ్ఎంగా ఉన్న మీనాక్షి ఎంఈఓ-1గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే సోమవారం మధ్యాహ్నం సమయంలో కొందరు విద్యార్థులు సైకిళ్లపై బిందెలతో నీటిని సమీపంలోని చేతిబోరు వద్ద నుంచి స్కూలులోకి తీసుకువెళ్లారు. కొందరు విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిన్న కంచాలను చేతిబోరు వద్దకు వచ్చి శుభ్రం చేసుకున్నారు. తమ పిల్లలతో నీటిని మోయించడం పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై మండిపడుతున్నారు. మధ్యాహ్న భోజన సిబ్బందితో చేయించాల్సిన పనులు విద్యార్థులతో చేయించడమేమిటని ప్రశ్నిస్తున్నారు. సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ అధికారులు ముందుగానే ప్రకటించారు. ఈ కారణంగా ఈ స్కూల్ ఉన్న ప్రాంతానికి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయించకుండా విద్యార్థులతో నీటిని మోయించారు. స్కూల్ నిర్వహణ, కొందరు ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోవడంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.

అటువంటిదేమి లేదు : ఎంఈవో-1

విద్యార్థులతో నీటిని మోయించిన విషయాన్ని ఎంఈవో-1 మీనాక్షి వద్ద ఫోన్‌లో వివరణ కోరగా.. అటువంటిదేమి లేదన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఆయాతో నీటిని తెప్పించడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ విద్యుత్ సరఫరా లేకపోవడంతో సమస్య ఏర్పడిందన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక ఆహారం

- స్టడీ అవర్‌లో ఏర్పాటు చేస్తున్న పెదబోదిగల్లం హైస్కూల్ టీచర్లు
- శత శాతం ఫలితాలే లక్ష్యంగా...



హైస్కూల్‌లో విద్యార్థులకు చపాతీలను పంపిణీ చేస్తున్న దృశ్యం

నక్కపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పిల్లలు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారంటే తల్లిదండ్రుల్లో ఎంతో టెన్షన్ వుంటుంది. టెన్త్ అంటే లైఫ్ టర్నింగ్ పాయింట్. కష్టపడి చదవి మంచి మార్కులు సాధించాలని తల్లిదండ్రులు ఆరాటపడతారు. ఇది ఒకప్పటి మాట... ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న టెన్త్ విద్యార్థుల బాధ్యతను తల్లిదండ్రుల కంటే కొన్ని పాఠశాలల్లో గురువులే తమ భుజస్కంధాలపై వేసుకుంటున్నారు. ఇందుకు మండలంలోని పెదబోదిగల్లం జడ్పీ హైస్కూల్‌ను ఉదాహరణగా చెప్పవచ్చు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ హైస్కూల్‌లో 23 మంది టెన్త్ విద్యార్థులకు స్టడీ అవర్స్‌ను నిర్వహిస్తూ, వారి సందేహాలను ఉపాధ్యాయులు నివృత్తి చేస్తున్నారు. హైస్కూల్ హెచ్ఎం చోడిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎన్‌వీఎస్ ఆచార్యులు, ఫల్గుణరావు, కుమారి, శ్రీదేవి, రమేశ్‌బాబు తదితరులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రోజూ టెన్త్ స్టడీ అవర్ నిర్వహిస్తున్నారు. అంతేగాకుండా తల్లిదండ్రులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్టడీ అవర్‌లో పిల్లలకు ఇడ్లీలు, చపాతీలు, పులిహోరా, నువ్వులు, వేరుశనగతో చేసి తినుబండారాలు ఇస్తున్నారు. ఇందుకయ్యే ఖర్చును ఆ పాఠశాల ఉపాధ్యాయులే భరిస్తున్నారు. స్టడీ అవర్ పూర్తయిన తరువాత రాత్రి వేళ విద్యార్థులను సురక్షితంగా ఇంటికి ఉపాధ్యాయులే తీసుకువెళుతుండడం విశేషం. గత ఏడాది టెన్త్‌లో నూరుశాతం ఫలితాలు సాధించిన తమ పాఠశాల ఈసారి కూడా జిల్లా, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలన్న సంకల్పంతో విద్యార్థుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉపాధ్యాయులు చెప్పారు.



విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్న ఉపాధ్యాయుడు

మహాశివరాత్రికి శైవక్షేత్రాలు ముస్తాబు

- రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు
- విద్యుత్ దీపాలతో అలంకరణ



అచ్యుతాపురం: హరిపాలెం హరిగిరిపై వెలసిన ఉమాపార్థివ లింగేశ్వరస్వామి



నక్కపల్లి: అతిపురాతనమైన మాక శివాలయం

నక్కపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపమాక శివాలయం ప్రాచీన శివాలయంగా గుర్తింపు పొందింది. రెండు శతాబ్దాల క్రితం ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చెబుతారు. మహాశివరాత్రి రోజున రుద్రాభిషేకం, సప్తహారతులతో త్రినేత్రుడికి భక్తులు పూజలు చేస్తారు. ప్రతీ ఏటా చైత్ర శుద్ధ ఏకాదశి నాడు ఇక్కడ ఆలయంలో శివ పార్వతుల వార్షిక కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. కార్తీక మాసం నెల రోజులు ఈ ఆలయం భక్తుల తాకిడితో కిటకిటలాడుతుంది. శివాలయంలో శివరాత్రి రోజున ముక్కంటిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

అచ్యుతాపురంలో..

మహాశివరాత్రి సందర్భంగా గ్రామాల్లో శివాలయాలు ముస్తాబయ్యాయి. మండలంలోని నునపర్తిలో శివాలయంతోపాటు దుర్గాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం, సూర్య దేవాలయాల్లో భక్తుల దర్శనానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అలాగే హరిపాలెం హరిగిరిపై వెలసిన ఉమా పార్థివలింగేశ్వరస్వామితో పాటు అందలాపల్లి కొండపై వెలసిన విజయదుర్గ ఆలయాన్ని కూడా సర్వాంగసుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. పెదపాడులో వెలసిన స్వయం భూలింగేశ్వరస్వామి, మడుతూరులో చోడేశ్వరస్వామి, కొండకర్ల శివాలయం, దోసూరులో సోమేశ్వరస్వామి, కొండకర్లలో జగదీశ్వర స్వామి, అచ్యుతాపురంలో కాశీవిశ్వేశ్వరస్వామి, దిబ్బపాలెం ఐశ్వర్య నర్మదేశ్వర స్వామి ఆలయాలు భక్తుల దర్శనార్థం సిద్ధమయ్యాయి.

ఎలమంచిలిలో..

ఎలమంచిలి కొత్తపేటలో 200 సంవత్సరాల క్రితం ప్రతిష్ఠించిన రామలింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైంది. చారిత్రాత్మక నేపథ్యం ఉన్న ఈ ఆలయానికి మహాశివరాత్రి పర్వదినాన స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. ఆలయ అర్చకులు భగవాన్ శర్మ, వంశీ శర్మల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అదే రోజు రాత్రి 9 గంటల నుంచి మహా రుద్రాభిషేకం నిర్వహించేలా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది.

రఘువర్మకు మద్దతుగా టీడీపీ, జనసేన నేతల ప్రచారం



ఎలమంచిలిలో ఉపాధ్యాయులను కలిసి రఘువర్మకు మద్దతుగా ప్రచారం చేస్తున్న టీడీపీ, జనసేన నేతలు



మునగపాక: రఘువర్మ తరుపున ప్రచారం చేస్తున్న కూటమి నాయకులు

ఎలమంచిలి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సోమవారం పట్టణంలో టీడీపీ, జనసేన నేతలు ప్రచారం చేశారు. టీడీపీ, జనసేన పట్టణ అధ్యక్షులు గొర్లె నానాజీ, బొద్దపు శ్రీను, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, టీడీపీ జిల్లాప్రతినిధులు కొఠారు సాంబశివరావు, రాజాన సూర్యనాగేశ్వరరావు, బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నేత పల్లా సత్యనారాయణ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిసి రఘువర్మకు ఓటు వేయాలని కోరారు.

ఎస్.రాయవరంలో..

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపే ప్రధాన ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటపతిరాజు పిలుపునిచ్చారు. మండలంలోని అడ్డరోడ్డులో సోమవారం ఎలమంచిలి జోన్‌లోని ఐదు మండలాలకు చెందిన ఏపీటీఎఫ్ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రఘువర్మకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కేకేఎల్ఎన్ ధర్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దుర్గాప్రసాద్, ఎన్. సూర్యనారాయణ, ఐదు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

కోటవురట్లలో..

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలిపించాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు జానకి శ్రీనివాసరావు కోరారు. సోమవారం స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల, ప్రభుత్వహైస్కూల్, కస్తూర్బా విద్యాలయం, ఎంపీపీ స్కూల్‌లో పనిచేస్తున్న టీచర్స్ కలిసి కూటమి ప్రభుత్వం మద్దతు ఇస్తున్న రఘువర్మను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కోటవురట్ల, రాట్నాపాలెం, సీతారామరాజునగర్ ఇంటింటికి ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు రఘువర్మ వేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వేచలపు జనార్దన్, ఎంపీటీసీ సభ్యుడు పి. సూర్యారావు, ఏపీటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపటి రఘువర్మకు మద్దతుగా కూటమి నేతలు సోమవారం మండలంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ మాజీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, ఆడారి మంజు, మోటూరు త్రినాథస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే పూడిమడక పాఠశాలలో మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు రఘువర్మకు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మేరుగు మహేష్, కొవిరి దుర్గారావు, చోడిపల్లి మహేష్, ఎరిపల్లి కోదండరావు, వై. బీడుబాబు పాల్గొన్నారు.

మునగపాకలో..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మ గెలుపు ఖాయమని శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి మధు అన్నారు. మండలంలో ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయం, తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో సోమవారం ఆయన ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వం మద్దతు పలుకుతున్న రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ఆడారి మంజు, క్లస్టర్ ఇన్‌చార్జి కొరపాటి వీరరాజశేఖర్, జనసేన పార్టీ నాయకుడు ఏవీ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు శతశాతం వసూలు చేయాలి

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఇంటి పన్నులు శతశాతం వసూలు చేయాలని ఈవోపీఆర్డీ సీహెచ్.చంద్రశేఖరరావు కార్యదర్శులను ఆదేశించారు. మండలంలోని కేశవరం, రాజవరం, కొత్తూరు పంచాయతీలను ఆయన సోమవారం సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో రోడ్లపై చెత్త, చెదారాలను తొలగించాలని, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. వర్మీ కంపోస్టును తయారు చేసి రైతులకు విక్రయించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కేఎన్. సత్యనారాయణ, వీరకృష్ణ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సబ్ స్టేషన్‌లో కొత్త ఫీడర్ పనులు



నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాలు

ఎలమంచిలి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో పట్టణంలో కొత్త ఫీడర్ ఏర్పాటుకు లైను నిర్వహణ పనులు జోరుగా జరుగుతున్నాయి. ఈ లైను నిర్వహణ పనుల్లో భాగంగా పట్టణంలో పలు ప్రాంతాల్లో ముందస్తు సమాచారంతో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ పనుల్లో భాగంగా ప్రధాన రోడ్డు వెంబడి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు పూర్తయితే పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా ఉంటుందని ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉంటుందని అధికారులు తెలిపారు.

పరమ శివుడు కోరుకునేది ఆరాధన

మునగపాక, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పరమ శివుడు భక్తుల నుంచి కోరుకునేది నిర్మలమైన ఆరాధన అని బ్రహ్మకుమారీస్ ఉమ్మడి విశాఖ జిల్లా ఇన్‌చార్జిలు వేణి, సోమేశ్వరి చెప్పారు. స్థానిక ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో సోమవారం త్రిమూర్తి శివ 89వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆధ్యాత్మిక జెండాను ఆవిష్కరించారు. బ్రహ్మకుమారీస్ మండల ప్రచారకులు శ్యామల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయమ్మ, సర్పంచ్ దిమ్మల అప్పారావు, మళ్ల సంజీవరావు, పెంటకోట సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త ఏరివేతపై అవగాహన

నక్కపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అమలాపురం సంపద కేంద్రంలో తడి, పొడి చెత్త ఏరివేతపై ఎంపీడీవో సీతారామరాజు అవగాహన కల్పించారు. సోమవారం పంచాయతీ సిబ్బందికి ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇకపై డోర్ టూ డోర్ చెత్తను సేకరించాలని ఆదేశించారు. వర్మీ కంపోస్టు తయారీని పెంచాలని, దీనివల్ల పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీను, పంచాయతీల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిసెంట్లు పాల్గొన్నారు.

పుంతను సర్వే చేయించాలని వినతి

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పీఎల్.పురం నుంచి ఎన్‌హెచ్ 16 వరకు ఉన్న పుంతను సర్వే చేయించాలని కోరుతూ సోమవారం గ్రామస్థులు తహశీల్దారు జి.సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఎన్‌హెచ్.16 నుంచి సచివాలయం వరకు వున్న బీటీ రోడ్డు రద్దీగా మారిందని, జగనన్న కాలనీకి రాకపోకలకు అంతరాయం కలుగుతున్న కారణంగా పుంతను వెడల్పు చేసి రోడ్డు నిర్మించేందుకు సర్వే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు నాగం వెంకటరత్నం, మేడిశెట్టి జగదీశ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

కోటవురట్ల, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఐదు వారాలు పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదలచేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం చౌడువాడలో ఉపాధి కూలీలు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ కూలీలకు బకాయి పడిన వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కూలీలు పని చేస్తున్న ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటుచేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ డేవిడ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



చౌడువాడలో కూలీలతో మాట్లాడుతున్న సత్యనారాయణ

ప్రాథమిక విద్య బలోపేతానికి అంగన్‌వాడీలకు శిక్షణ : ఎంఈవో

పాయకరావుపేట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఎంఈఓ కేఎన్.గాంధీ అన్నారు. జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీ స్కూల్స్ మరింత బలోపేతం చేయడం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. అనంతరం పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు రూపొందించిన బొమ్మల చార్టులను ఎంఈఓ పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సౌజన్య, నిషా, రిసోర్స్ పర్సన్స్ హరికృష్ణ, సతీష్, శ్రీనివాస్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపమాకలో వెంకన్న పెండ్లిరాట ఉత్సవం



పెండ్లిరాట ఉత్సవంలో పాల్గొన్న అర్చకులు, స్థానిక పెద్దలు

నక్కపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉపమాక వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పెండ్లిరాట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్చి 9వ తేదీ నుంచి స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో పెండ్లిరాటతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. తొలుత అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తం మేరకు ధ్వజ స్తంభం సమీపాన ఉదయం 7.50 గంటలకు పెండ్లి రాటోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారి వార్షిక కల్యాణోత్సవాల ఆహ్వాన పత్రికలను పెద్దలు, ఆలయ అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, ఆలయ మాజీ చైర్మన్లు కొండబాబు, పెంకులరాజు, కొప్పిశెట్టి బుజ్జి, ఆకేటి గోవిందరావు, వివిధ పార్టీల నాయకులు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేశ్, కురందాసు నూకరాజు, శీరం నరసింహమూర్తి, కొల్లాటి బుజ్జి, కోసూరి శ్రీను, వెలగా శ్రీను పాల్గొన్నారు.

చురుగ్గా గిడుతూరు-సుంకపూర్ రోడ్డు పనులు



గిడుతూరు నుంచి సుంకపూర్ రోడ్డు పనులు జరుగుతున్న దృశ్యం

మాకవరపాలెం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గిడుతూరు నుంచి సుంకపూర్ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు పనులు చేపట్టాలని రెండు గ్రామాల ప్రజలు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ వారి ఆశలు అడియాశలయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ రోడ్డుకి రూ.1.85కోట్లు మంజూరు చేయించారు. దీంతో మండలంలోని గిడుతూరు.. కోటవురట్ల మండలంలోని సుంకపూర్ గ్రామానికి అతి దగ్గర ఈ రహదారి ఉంటుంది.ఇప్పటికే 2.5కిలో మీటర్ల మేరకు మట్టి పనులు పూర్తయ్యాయి. పనులు వేగంగా జరుగుతుండడంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే తమ భూముల ధరలు పెరుగుతాయని రైతులు పేర్కొంటున్నారు.

రఘువర్మను గెలిపించండి

- జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యచంద్ర



ఏఎల్‌పురం హైస్కూల్‌లో టీచర్లకు కరపత్రాన్ని అందిస్తున్న కూటమి నేతలు

కృష్ణాదేవిపేట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలు తీరాలంటే పాకలపాటి రఘువర్మను గెలిపించాలని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. సోమవారం ఏఎల్‌పురం జడ్పీ హైస్కూల్‌లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటు రఘువర్మకు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొల్లంగి ఆనందబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు చిటికెల తారకవేణుగోపాల్, జనసేన నాయకులు రేగుబల్ల శివ, గండెం దొరబాబు, సలాదుల ప్రసాద్‌పాల్గొన్నారు.

నాతవరంలో..

ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మను గెలిపించాలని తాండవ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కరక సత్యనారాయణ ఉపాధ్యాయులను కోరారు. సోమవారం మండలంలోని గునుపూడి హైస్కూల్‌లో టీడీపీ నేతలతో కలిసి ఆయన రఘువర్మకు మద్దతుగా ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా కరక సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి నాయకుల మద్దతు శ్రీనువాసులునాయుడుకు ఉందని ప్రచారం చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, తమ మద్దతు రఘువర్మకే ఇస్తున్నట్టు ఉపాధ్యా యులు గమనించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేముడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కోంద్రు మరిడియ్య, మాజీ సర్పంచ్ సుర్ల స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ప్రభుత్వ భవనాల నిర్మాణాలు

గిడుతూరులో పూర్తికాని రైతు సేవా కేంద్రం, హెల్త్‌క్లినిక్ భవనాలు

మాకవరపాలెం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైన రైతు సేవా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. 2022లో గిడుతూరు సచివాలయం భవనంతోపాటు రైతు సేవా కేంద్ర భవనం, హెల్త్ క్లీనిక్ భవనాలు మంజూరయ్యాయి. దీంతో పనులు మొదలు పెట్టి చేసిన పనులకు కాంట్రాక్టర్లు బిల్లులు పొందారు. అయితే సచివాలయం భవనం తప్ప మిగతా రెండు భవనాలు అసంపూర్తిగా వదిలివేశారు. రైతు సేవాకేంద్రానికి భవనం లేక ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్నారు. హెల్త్ క్లినిక్ భవనానికి పిల్లర్లు వేసి వదిలి వేయగా.. రైతు సేవా కేంద్రం భవనం శ్లాబ్‌వేసి ఆపేశారు. వీటి చుట్టూ తుప్పలు పెరిగిపోయాయి. వీటిని పూర్తి చేసేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నాలు చేయలేదని రైతులు విమర్శిస్తున్నారు. ఈ భవనాలు పూర్తి కాకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటికి అవసరమైన నిధులను మంజూరు చేసిన కూటమి నాయకులు పూర్తి చేయించాలని గిడుతూరు గ్రామస్థులు కోరుతున్నారు.



గిడుతూరులో ఆగిన రైతు సేవా కేంద్రం భవన నిర్మాణం



పిల్లర్ల స్థాయిలో నిలిచిన హెల్త్ క్లీనిక్ భవనం

పల్లావూరులో మళ్లీ రాజుకున్న స్థల వివాదం

- అధికారులు అడ్డుకున్నా పూరిపాకను ధ్వంసం చేసిన గ్రామస్థులు
- కుటుంబ సభ్యులతో కలిసి బాధితుడు ఆత్మహత్యాయత్నం
- అడ్డుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు



పల్లావూరులో పూరిపాకను తొలగిస్తున్న గ్రామస్థులు

కృష్ణాదేవిపేట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : గొలుగొండ మండలం సీహెచ్ నాగాపురం పంచాయతీ శివారు పల్లావూరులో స్థల వివాదం మళ్లీ రాజుకుంది. గ్రామానికి చెందిన పల్లా చిన్న పూరిపాకను గ్రామస్థులు సోమవారం సాయంత్రం తొలగించే యత్నం చేయడంతో బాధితులు రెవెన్యూ, పోలీసులను ఆశ్రయించారు. దీంతో కృష్ణాదేవిపేట పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి పూరిపాకను తొలగించవద్దని వారిస్తున్నా గ్రామస్థులు వినకుండా పూర్తిగా తొలగించారు. తన జిరాయితీ భూమిలో పల్లా చిన్న కుటుంబం పూరిపాకలో ఏళ్ల తరబడి నివాసముంటున్నారు. అయితే పక్కనే ఉన్న తాగునీటి పథకానికి రహదారికి పడమట వైపు స్థలాన్ని ఇవ్వాలని గ్రామస్థులు చిన్నను కోరారు. రోడ్డుకు తూర్పు వైపు స్థలాన్ని ఇస్తానని చిన్న చెప్పగా.. గ్రామస్థులు అంగీకరించలేదు. దీంతో గ్రామకంఠాన్ని చిన్న కబ్జా చేశాడంటూ తహసీల్దార్, ఆర్‌డీవోలకు గ్రామస్థులు గతంలో ఫిర్యాదు చేశారు. కాగా సోమవారం సాయంత్రం చిన్న పూరిపాకను గ్రామస్థులంతా వెళ్లి తొలగించారు. దీంతో బాధితుడు పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో కృష్ణాదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వర రావు, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, ఆర్ఐలు కొండబాబు, నాగరాజు గ్రామాన్ని సందర్శించారు. అధికారులు చెబుతున్నా వినకుండా పూరిపాకను తొలగించారు. దీంతో బాధితుడు చిన్న కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యకు యత్నించడంతో పోలీసులు, అధికారులు అడ్డుకున్నారు. గ్రామస్థులంతా ఉద్దేశపూర్వకంగా తమ కుటుంబంపై కక్ష సాధిస్తున్నారని చిన్న ఆరోపించారు. అధికారులు ఇరువర్గాలకు సర్దిచెప్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

శివరాత్రికి ఆలయాల వద్ద గట్టి బందోబస్తు

- నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు



ఉమాధారమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద శివరాత్రి ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

గొలుగొండ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి మహోత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పాతమల్లంపేటలోని ధారమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద జరుగుతున్న శివరాత్రి ఏర్పాట్లను సోమవారం డీఎస్పీ, రూరల్ సీఐ రేవతమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకుని మూడు రోజులపాటు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయన వెంట స్థానిక ఎస్ఐ రామారావు, కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల నిమజ్జనం



గౌరీపరమేశ్వరులను ఊరేగిస్తున్న గ్రామస్థులు

గొలుగొండ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జోగంపేటలో సోమవారం గౌరీపరమేశ్వరుల నిమజ్జనం ఘనంగా జరిగింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పుర వీధుల్లో గౌరీపరమేశ్వరులను ఊరేగించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో షటిల్ ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చిటికెల వరహాలబాబు, గుడివాడ మురళి, వడ్ల వెంకటరమణ, రాయపురెడ్డి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గంగరాజు



నాతవరం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నర్సీపట్నం నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా సరుగుడు గ్రామానికి చెందిన బండి గంగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ వైసీపీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న అకడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్

చోడవరం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా స్థానిక కొత్తూరు బాలికల జడ్పీ హైస్కూల్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలకు సోమవారం ధ్యానంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఒత్తిడిని తగ్గించే ధ్యానం, ప్రార్థన వంటివాటిపై అవగాహన కల్పించారు. ఈ శిబిరాన్ని జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి మురళీమోహన్ పట్నాయక్ సందర్శించి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సింహాచలం, హెచ్ఎం ఐ.వి.రామిరెడ్డి, రిసోర్సుపర్సన్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అనిత, శ్రీదేవి, సురేష్, రవి, గణేశ్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

కాశీపురంలో..

దేవరాపల్లి : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల శారీరక, మానసిక, మేధోభివృద్ధికి అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని ఎంఈవో పడాల్ దాస్ సూచించారు. మండలంలోని కాశీపురం పాఠశాలలో ఏర్పాటైన శిక్షణ శిబిరంలో మాట్లాడారు. పిల్లలను ఆటపాటలతో తీర్చిదిద్దాలన్నారు. జిల్లా రిసోర్సు పర్సన్లు కె.సుభాష్‌చంద్ర, కె.సుధాకర్, వి.శ్రీహర్ష అంగన్‌వాడీలకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

జీడి పిక్కలను కొనుగోలు చేయాలని ఆందోళన



వాలాబులో జీడిపిక్కలను కొనాలని నినాదాలు చేస్తున్న గిరిజనులు

దేవరాపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : జీడి పిక్కలను ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి, మద్దతు ధరకల్పించే విధంగా అసెంబ్లీలో చర్చించాలని గిరిజనులు డిమాండ్ చేశారు. వాలాబులో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న మాట్లాడుతూ ఉపాధి పథకం కింద జీడి తోటలు అభివృద్ధి చేయడంతో పాటు ఈ-క్రాపు కింద నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.టి.దొర తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ రామకృష్ణారావుకు ఎస్పీ అభినందన



రామకృష్ణారావుకు జ్ఞాపిక అందిస్తున్న ఎస్పీ సిన్హా

రోలుగుంట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి) : గంజాయి రవాణా కట్టడిని సమర్థవంతంగా చేపడుతున్న రోలుగుంట ఎస్ఐ రామకృష్ణారావును జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు. సోమవారం అనకాపల్లిలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ సమీక్ష సమావేశానికి హాజరైన ఆయనకు జ్ఞాపికను అందజేసి సత్కరించారు. మరింత బాధ్యతగా పని చేసి డిపార్ట్‌మెంట్‌కు మరింత మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో కల్యాణపులోవ తిరునాళ్లు

- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తరాదు
- ఆలయాలు, స్నానఘట్టాల వద్ద ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి
- మహా శివరాత్రి ఉత్సవాల సన్నాహాలపై వివిధ శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో ఆర్డీవో రమణ



ఉత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న నర్సీపట్నం ఆర్డీవో రమణ

రావికమతం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా కల్యాణపు లోవలో జరిగే ఉత్సవాల విజయవంతానికి అంతా సమన్వయంతో పనిచేయాలని నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణ సూచించారు. కల్యాణపులోవ పోతురాజుబాబు, పెద్దింటమ్మ వార్ల ఆలయాల్లో ఈనెల 26 నుంచి 28 వరకూ జరగనున్న ఈ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆయన ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమాశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు ఎంతమంది భక్తులు వస్తారు, ఎక్కడెక్కడి నుంచి ఏ విధంగా చేరుకుంటారు, ట్రాఫిక్ సమస్య, కల్యాణపులోవకు వచ్చి ఇక్కడ రిజర్వాయర్‌లో పుణ్యస్నానాలు ఆచరించి కల్యాణపోతురాజుబాబు, పెద్దింటమ్మ వార్లను దర్శించు కోవడం తదితర అన్ని అంశాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయం వద్ద ఇప్పటికే చలువ పందిళ్లు వేశామని ఎండోమెంట్ అధికారులు తెలిపారు. భక్తుల దర్శనానికి ఇబ్బంది లేకుండా ఆలయం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆర్డీవో సూచించారు. జలాశయంలో స్నానఘట్టాల వద్ద ప్రమాదాలు జరగ కుండా హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేసి, గజఈతగాళ్లు, నాటు బోట్లు, ఫైర్ సిబ్బందిని ఉం చాలని పోలీసు అధికారులకు సూచించారు. మూడు రోజుల పాటు తిరునాళ్లలో తాగు నీటికి కొరత లేకుండా, పారిశుధ్య లోపం లేకుండా చర్యలు చేపట్టాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం శాఖల వారీగా ఎవరెవరు ఏవిధమైన ఏర్పాట్లు చేయాలో వివరించారు. అనంతరం ఆర్డీవో కల్యాణపులోవకు వెళ్లి పోతురాజుబాబు ఆలయం, పెద్దింటమ్మ ఆలయంతో పాటు భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే రిజర్వాయర్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం ఏవో స్వామి, హెచ్‌డీటీ జి.అప్పలనాయుడు, ఈవోపీఆర్‌డీ భానోజీ రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భగవత్‌రావు, దేవదాయ శాఖ ఈవో కేటీ ఆశాకిరణ్మయి కొత్తకోట ఎస్ఐ ఎం.శ్రీనివాస్, ఐసీడీఎస్ అధికారులు, వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

'అర్హుల వివరాలు ఆధార్‌లో పక్కాగా నమోదు'



ఆధార్ నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీవో హేమసుందర్రావు

చీడికాడ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన వారందరికీ ఆధార్ నమోదు చేయించాలని ఎంపీడీవో హేమసుందర్రావు ఆదేశించారు. అప్పలరాజుపురం సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా సచివాలయ పరిధిలోని రెండు గ్రామాల ప్రజలకు సమాచారం అందించాలన్నారు. అనంతరం అర్హులైన వారందరి వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంటన పంచాయతీ కార్యదర్శి ఎం.వీర్రాజు ఉన్నారు.

తురకలపూడి సచివాలయం ఎదుట రైతులు నిరసన

బుచ్చెయ్యపేట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తురకలపూడి సర్వేయర్ డిప్యూటేషన్ రద్దు చేయాలని స్థానిక రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. మాజీ వైస్ ఎంపీపీ కోరుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సచివాలయం ఎదుట నిరసన తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో జరిగిన లోటుపాట్లు సరిచేయడానికి అనేకమంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. గతంలో సర్వేచేసిన వారికైతే సంబంధిత భూములపై అవగాహన ఉంటుందన్నారు.

'భూ ఆక్రమణలపై సీబీసీఐడీతో విచారణ జరపాలి'



తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న అజయ్‌కుమార్, ఆదివాసీలు

మాడుగుల రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మాడుగుల మండలం శంకరం రెవెన్యూ పరిధిలోని పాత సర్వే నంబరు 185లో ప్రభుత్వానికి చెందిన 40 ఎకరాల భూ ఆక్రమణ, అందులో అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరిపేందుకు ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీసీఐడీకి అప్పగించాలని రాష్ట్ర ఆదివాసీ సంఘం గౌరవ సలహాదారు అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మాడుగుల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శంకరం గ్రామ శివారులో ప్రభుత్వ బంజరు భూమిలో యంత్రాలతో భూమిని చదును చేస్తున్నారని, ఈ భూ కుంభకోణం వెలుగులోకి రాగానే కొంతమంది డమ్మీ వ్యక్తులను ముందుపెట్టి అసలైన వ్యక్తులు తెరవెనుక దాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ భూమిలో 13 ఆదివాసీ కుటుంబాలు 40 ఎకరాలు వరకు మెట్టు వ్యవసాయం చేసి కొందరు జీడిమామిడి కూడా పెంచారన్నారు. ఈ భూ కుంభకోణంపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తే నిజాలన్నీ తేటతెల్లమవుతాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ప్రత్యేకమైన చొరవ తీసుకుని కలెక్టర్, రాష్ట్ర అధికారులతో మాట్లాడి ఈ భూ కుంభకోణంపై సీబీసీఐడీ విచారణకు ప్రభుత్వం ఆదేశించేలా కృషి చేయాలని ఆయన కోరారు. దీనిపై మాడుగుల తహసీల్దార్ కె.రమాదేవి మాట్లాడుతూ సర్వే చేయించి భూ ఆక్రమణలపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


ఘనంగా పోతురాజుబాబు జాతర



ఎమ్మెల్యే రాజును సన్మానిస్తున్న నిర్వాహకులు

రోలుగుంట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి) : శరభవరం గ్రామంలో పోతురాజుబాబు జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేకువజాము నుంచి పూజలు ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ పంచాడ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ఎమ్మెల్యే రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోతురాజుబాబును దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజు, పార్టీ మండల అధ్యక్షుడు గుములూరు చంద్రమౌళిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోదకొండమ్మ తీర్థం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

మాడుగుల, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత మాడుగుల మోదకొండమ్మ తీర్థం మార్చి నాలుగో తేదీన జరగనుంది. ఇందుకు సంబంధించి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పరాజు కమిటీ సభ్యులతో సమావేశమై చర్చించారు. అనంతరం తీర్థం పోస్టర్లను ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు, బీమరశెట్టి పైడియ్యానాయుడు, డిల్లీ నానాజీ, పల్లేల రామ చంద్రమూర్తి, రవి తేజ, భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాలలో భక్తాంజనేయ ఆలయ వార్షికోత్సవం



రావికమతంలో స్వామికి పూజలు

రావికమతం, ఫిబ్రవరి24 (ఆంధ్రజ్యోతి) : భక్తాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం రావికమతం, చినపాచిల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేకువజామున విశేష అలంకరణలు చేపట్టిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.


మాకవరంలో కొలువుదీరిన శివుడు


విశాలమైన ప్రాంగణంలో ఆలయం


కొయ్యూరులోని మల్లికార్జునస్వామి

శివ పూజకు సర్వం సిద్ధం

కొయ్యూరు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో పెదమాకవరం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయం మహాశివరా త్రికి సిద్ధమవుతోంది. వందల ఏళ్ల క్రితం స్వయంగా దేవతలే శివారాధనకు ఈ ఆలయ నిర్మాణం చేపట్టినట్లుగా ప్రతీతి. గాంకొండ సమీప పాంరాయి నుంచి ఈ ఆలయ నిర్మాణానికి వీలుగా రాళ్ల చెక్కి, వాటిని దూలాలుగా మలిచారు. ఈ క్షేత్రంలో ని త్యపూజలు మాకవరంలోని జంగమ జాతికి చెందిన డొం కాడ రా జులమ్మ కుటుంబీకులు నిర్వహిస్తారు. ఏటా శివరాత్రికి మూడు రో జులపాటు గ్రామస్థులు జాతర నిర్వహిస్తారు. ఆలయంలో శి వ లింగం, బ్రహ్మలింగేశ్వర ప్రతిమలు, ఎదురుగా నంది 36 చేతులతో ఆయుధాలు ధరించి ఉండే పార్వతీదేవి. అలాగే గుడికి ఎదురుగా మ రోశివలింగం, నంది, దేవతామ్మూర్తులు విగ్రహాలు, గుడి అంతా ఒకదానిపై మరొకటి చెక్కిన రాళ్లతో ఆధ్యాత్మిక వాతావరణం తొణికిస లాడుతూ ఉంటుంది.. అలాగే గ్రామానికి ఆనుకుని ఉత్తరవాహిని, దా ని పక్కన నందీశ్వర్లు, సమీప దేముళ్ళ మామిడి వద్ద మరిన్ని దే వతా మూర్తుల విగ్రహాలు దర్శనమిస్తూంటాయి.గ్రామం చుట్టూ దొడ్డి కొండమ్మతల్లి, బాపనమ్మతల్లి, నల్లగొండమ్మతల్లి, మరిణమ్మతల్లి, గం గాలమ్మతల్లి వనదేవతలు విగ్రహాలుంటాయి. అందుకే ఈ ప్రాం తం ఎవరికీ ఏలోటు లేకుండా ఉండగలుగుతున్నట్లుగా గ్రా మస్థుల నమ్మ కం. ఇక్కడి మహాశివరాత్రికి జాతరకు విశాఖ మన్యంతో పాటు ప క్కనున్న జిల్లాల గిరిజనులు, మైదాన ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో ఈ బ్రహ్మలింగేశ్వరస్వామి దర్శనం చేసుకుంటారు.

క్షేత్ర విశేషాలు

ఈ ఆలయం భువనేశ్వరి సమేత పరమశివుడు లింగాకారంలో ప్రతిమల రూపంలో దర్శనమిస్తుంటాడు. చెక్కిన రాళ్లలో అనేక దే వతామూర్తుల విగ్రహాలు దర్శనమిస్తాయి. ముఖ్యంగా ఈ ఆలయంలో శివలింగంకు తైలాభిషేకం చేసి అనంతరం దానిని పైకి తేలిగ్గా లేప గలిగితే సంతానంకలుగుతుందని భక్తుల విశ్వాసం.

కొయ్యూరు మల్లికార్జునస్వామి ఆలయం ముస్తాబు

కొయ్యూరు: ఉమ్మడి విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలలో ప్రసిద్ధి చెందిన కొయ్యూరు మల్లికార్జునస్వామి దేవాలయం శివరాత్రి ఉత్సవా లకు ముస్తాబైంది.ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంవీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో మూడురోజులపాటు ఉత్సవాలు నిర్వహణకు వీలుగా ఏ ర్పాట్లు చేశారు.శనేశ్వరునికి తైలాభిషేకాలతోపాటు తెల్లవారుజాము 3 గంటల నుంచి పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు అర్చకుడు సాయిశర్మ తెలిపారు. వలసంపేట గిరిజా సమేత తాండవేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలకు సిద్ధమైంది.

బౌడ శివాలయంలో ప్రత్యేక పూజలు

చింతపల్లి: మండలంలో బౌడ శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. మహాశివరా త్రి పురస్కరించుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకా లు, కుంకుమార్చనలు జరిగాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారా ధన ఏర్పాటు చేశారు. మంగళ, బుధవారాలు ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అర్చకుడు నగేశ్ శర్మ తెలిపారు.

మత్స్యగుండంలో జేసీ ఏర్పాట్ల పరిశీలన

హుకుంపేట: మండలంలో ప్రముఖ శైవక్షేత్రం మత్స్యగుండంలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యే శివరాత్రి ఉత్సవాలకు సంబం ధించిన ఏర్పాట్లను ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో, జేసీ ఎంజే అభిషేక్‌గౌడ సోమవారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో సదుపాయాలు, భక్తుల రాకపోకలకు వీలుగా బారికేడ్లు, తదితర వాటిని పరిశీలిం చారు. అలాగే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు ప క్కాగా ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర వైద్య సేవలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఈసందర్భంగా అధికారులు ఉత్సవ కమిటీ ప్రతినిధులకు పలు సూచనలందించారు.

విద్యుద్దీపాల అలంకరణ

మత్స్యగుండంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఆలయం, పరిసరాలు, ప్రవేశ ద్వారంనుంచి విద్యుత్ దీపాలతో అలంకరించారు. మత్స్యాలు దర్శనానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా బారికేడ్లు, ఇతర రక్షణ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మినుముల గోపాలపాత్రుడు, ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్యకొండబాబు, మఠం సర్పంచి ఎం.శాంతకుమారి, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

కాశీపట్నంలో 500 ఏళ్లనాటి ఆలయం

అనంతగిరి: మండలంలోని కాశీపట్నం గోస్తనీ నదిని ఆనుకుని మూడు చెట్ల తొర్రల్లో ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం 500 ఏళ్ల చరిత్ర ఉన్నది. గతంలో విజయన గరం కాశీరాజు తన పర్యటనలోని చెట్టు తొర్రల్లో ఉన్న శివలిం గాన్ని గుర్తించి, ప్రత్యేక పూజలు ప్రారంభిం చినట్టు చెబుతారు. ఇక్కడ స్వామివారు మర్రిచెట్టు, రాగిచెట్టు, జూ చెట్ల మధ్యలో స్వంభూ శివలింగం వెలిసినట్టు భక్తులు విశ్వా సం. క్రమేపీ రా నురాను ఆలయంగా ప్రసిద్ధి చెందింది. గిరిజనులతో పాటు ఉత్తరాం ధ్రలోని భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుని, గోస్త నీలో పుణ్యస్నానాలు చేసేందుకు వెళుతుంటారు. ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తే భక్తులనుంచి మరింత ఆదరణ లభిస్తుందని స్థానిక గి రిజనులు చెబుతున్నారు.


శివలింగపురంలో చెట్టు తొర్రలో శివాలయం


పూజలందుకుంటున్న శివలింగం

ఉత్తరాంధ్ర జిల్లాలనుంచి భక్తుల రాక

ఈనెల 26న మహాశివరాత్రి కావడంతో విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లితో పాటుగా అల్లూరి జిల్లా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ ఆలయాన్ని పెద్ద ఎత్తున తరలిరానున్నారు.


శివలింగానికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు


మత్స్యగుండంలో ఉత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న జేసీ


విద్యుత్ దీపాల అలంకరణలో మత్స్యగుండం ముఖద్వారం

గిరిజనుల పెద్ద పండుగ మన్యంకొండ జాతర

» వచ్చే నెల 3న పొల్లూరు జలపాతం వద్ద నిర్వహణ

మోతుగూడెం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల పెద్ద పండుగ మన్యంకొండ జాతర. దీనిని ఒడిశా ప్రభుత్వం ప్రతి రెండేళ్లకోసారి అధికారంగా నెల రోజులు నిర్వహిస్తుంది. అయితే మార్చి 3న అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పరిధిలోని పొల్లూరు జలపాతం వద్ద ఒక రోజు జాతర జరుపుతారు. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా మన్యంకొండ గ్రామంలో ఉన్న గిరిజన వనదేవతలు కన్నమరాజు (శ్రీకృష్ణుడు), బాలరాజు (అర్జునుడు), పోతురాజు (భీముడు), ముత్యాలమ్మ తల్లి ఘటం ధ్వజాల రూపంలో పూజలు అందుకుంటాయి. వీటికి ప్రతి రెండేళ్లకోసారి ప్రాణ ప్రతిష్ఠ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని మోతు గూడెం వద్ద ఉన్న పొల్లూరు జలపాతం వద్ద నిర్వహించడం ఆచారంగా వస్తోంది.. ఫిబ్రవరి 11న మొదలైన జాతర మార్చి 12 వరకు కొనసాగుతుంది. పొల్లూరు జలపాతం వద్ద మార్చి 3న ప్రధా నమైన మంగళస్నానం, ప్రాణ ప్రతిష్ఠ జరుగుతాయి. ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి రూపం లేకుండా ఉన్న ముత్యాలమ్మ తల్లి ఘటం, ధ్వజం రూపంలో ఉన్న సోదరులు (కన్నమరాజు, బాల రాజు, పోతురాజు)తో కలిసి మన్యంకొండ చేరుకుంటుంది. ఈ యాత్రలో వేలాదిగా గిరిజన భక్తులు వాగులు, వంకలు దాటుతూ వన దేవతతో పాటు నడక సాగిస్తారు. సీలేరు నది ఆనుకుని ఉన్న ఒడిశాలోని అవతల పొల్లూరుకు మార్చి 2న జాతర చేరుకుంటుం ది. మార్చి 3 ఉదయం పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత కొత్తగా తయారు చేసిన ప్రత్యేక పడవలపై వన దేవతలను నది దాటించి ఆంధ్రాలోని పొల్లూరు జలపాతం వద్దకు తీసుకొస్తారు.


పొల్లూరు జలపాతం వద్దకు స్వామివారిని తీసుకొస్తున్న దృశ్యం (పాత చిత్రం)

బంగారు చేప రూపంలో ముత్యాలమ్మ దర్శనం

పొల్లూరు వద్దకు చేరుకున్న తర్వాతవన దేవతలకు జలపా తం చెంతన ఉన్నగృహంలో ప్రత్యేక పూజలు చేస్తారు. ముత్యా లమ్మనుజలపాతంలో బంగారు చేప రూపంలో పూజరులు భక్తులకు దర్శనం చేయిస్తారని నమ్మకం. వన దేవతలతో పాటు జలపాతంలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు పోటీపడతారు. అనంతరం జలపాతం వద్ద ఉంచిన ఆసనంపై అలంకరించిన వన దేవతలను భక్తులు దర్శించుకుంటారు.

చెట్టు పైనుంచి జారి పడి గిరిజనుడి మృతి

కొయ్యూరు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): చెట్టు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మర్రివాడ పం చాయతీ గుడ్లపల్లికి చెం దిన కొప్పుల పొట్టిపడాల్ (పొట్టయ్య) (46) అనే గిరిజనుడు మృతి చెం దారు. ఆదివారం సా యంత్రం జరి గిన ఈ ఘటనకు సంబం ధించి స్థానిక ఎస్ఐ కిశోర్‌వర్మ అందించిన వివరా లివి.. గుడ్లపల్లి సమీపంలోని పొట్టి పడాల్ జీలుగు చెట్టు నుంచి కల్లు తీసేందుకు చెట్టు ఎక్కాడు. చేతు లు పట్టు తప్పటంతో కింద జారి పడ్డాడు. గుర్తించిన అతనిని కుటుంబీకులు రాజేంద్రపాలెం పీహెచ్‌సీకు తరలించారు అయితే అప్పటికే పొట్టయ్య మృతిచెం దినట్టు వైద్య సిబ్బంది నిర్ధారించారు. విషయం తెలు సుకున్న సీఐ వెంకటరమణ, ఎస్‌లు సంఘటనా స్థలా నికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మృతుడు పొట్టి పడాల్(ఫైల్)

గురుకుల విద్యార్థుల ఫేర్‌వెల్


నృత్యం చేస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థులు

జి.మాడుగుల, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, పదో తర్వాత ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బాటలు వేసు కోవాలని విద్యార్థులకు సూచించారు. కాలం విలువైన దని గడిచిన కాలం తిరిగి రాదన్నారు. త్వరలో జరగ నున్న పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో చిన్నారులకు బోధించాలి

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కార్యకర్తలకు అందిస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో ఎ. లక్ష్మీదేవి అన్నారు. సోమవారం మం డల కేంద్రంలో కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. సీడీపీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలబాలికలకు గుణాత్మకమైన పూర్వ ప్రాథమి క విద్యనందించేందుకు ఈ శిక్షణ దోహదపడు తున్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌పీ ఎస్. కుమార్, సత్తిబాబు, సూపర్‌వైజర్లు వలసలమ్మ, రామలక్ష్మి పాల్గొన్నారు.

చింతపల్లి: బాలబాలికలకు ఆటపాటలతో విద్య అందిచాలని స్థానిక ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జడ్పీ ఉన్న త పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరా న్ని ఎంపీడీవో సందర్శించి మాట్లాడారు. ఈకార్యక్రమం లో సీడీపీవో జీవీ రమణ, ఏసీడీపీవో రామలక్ష్మి, ఎంఈవో పనసల ప్రసాద్, ఎంఈవో-2 గెమ్మెలి బోడం నా యుడు, హెచ్‌ఎం అ ప్పారావు, కోఆర్డినేటర్ వెంకన్న, రిసోర్స్ పర్సన్స్ పాత్రుడు, దేవూరి శశి కుమార్, బి. మునిస్వామి, సూపర్‌వైజర్లు పాల్గొ న్నారు.


జి.మాడుగుల: శిక్షణలో సీడీపీవో లక్ష్మీదేవి

పెదబయలు: సీతగుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ టీచర్‌లకు సోమవారం 5వ రోజు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం జరి గింది. ఎంఈవోలు కొమ్ము క్రిష్ణమూర్తి, గుమ్మ పుష్పజోసెఫ్ మాట్లాడారు. పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం (ఎఫ్ఎల్ఎన్) సహకారంతో ప్రీ ప్రైమరీ-1, ప్రీ ప్రైమరీ-2 విద్యా బోధనపై టీవో టీలు అందిస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీవోటీలు మాలంనాయుడు, పుష్పాంజలి, అప్పలరాజు, సీఆర్పీలు ఉపేంద్ర,మత్యరాజు, మొదలక్ష్మి, రామ లక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా రఘువర్మను గెలిపించాలి

» విజయనగరం రీజియన్ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర

అరకులోయ/ జి.మాడుగుల, చింతపల్లి/ డుంబ్రిగుడ/ముంచంగి పుట్టు/ పాడేరు రూరల్ ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మ కు తొలిప్రా దాన్యత ఓటును వేసి గెలిపించాలని టీడీపీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి , విజయనగరం రీజియన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొర కోరారు. సోమవారం అరకులోయలో పలు విద్యాసంస్థలలో ఉపాధ్యాయు లు, అధ్యాపకులను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ఇ న్‌చార్జి సబ్బవరం గణేశ్ , టీడీపీ మండల అధ్యక్షుడు శెట్టిబాబూరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కుమార్, మాజీసర్పంచ్ లకోయ్ మహదేవ్ , బూత్ ఇన్‌చార్జి కళావతి, చందూ విజయనిర్మల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రఘు వర్మకు మద్దతుగా జి. మాడుగుల టీడీపీ నేత జి.రెడ్డి బాబు నేతృత్వంలో పాఠశాలల్లో ప్రచారం చేశారు. వి.చిరంజీవినాయుడు, కె.భీంబాబు,కొండబాబు పాల్గొన్నారు. టీడీపీ అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డుంబ్రిగుల మండలం కించుమండ, నందివలసల్లో ప్రచారం నిర్వహించారు. టీఎన్‌టీయూసీ నేత స్వామి, మాజీ సర్పంచులు ఆనంద్, సుబ్బారావు మండల కార్యదర్శి చినగెన్ను బోంజుబాబుపాల్గొన్నారు. ముంచంగిపుట్టులోనిగిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల (2) కిలగాడ కస్తూర్బా విద్యాలయంలో రఘురామరాజుకుకు మద్ద తుగా ప్రచారం సాగించారు. టీడీపీ నేతలు పి. పాండురంగస్వామి, జి. రా మ్మూర్తి, వి.రామస్వామి, కె.బలరాం, రామారావు, సర్పంచులు వి.లక్ష్మణ్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


అరకులోయలో ప్రచారం నిర్వహిస్తున్న దొన్నుదొర, టీడీపీ నేతలు

టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి టీడీపీ నాయకులతో కలిసి పలు పాఠశాలల్లో ప్రచారం చేశారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు రాజమండ్రి నారాయణ, తోట రత్నం, సమ్మిడి ఉమ, వైస్‌ఎంపీపీ జి.శివకుమార్,డప్పోడి వెంకటరమణ, లగిశపల్లి సర్పంచ్ ఎల్.పార్వతమ్మ, జనసేన వీరమహిళ దివ్యలత పాల్గొన్నారు. రఘువర్మకు పాడేరు ఐటీడీఏ పరిధిలోని కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులు(సీఆర్టీ లు)సంపూర్ణ మద్దతు ప్రకటించారని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.జగ న్మోహన్‌రావు తెలిపారు. ఏపీటీఎఫ్ నాయకులు శ్యాంసుందరం పాల్గొన్నారు.

'గాదె'కు మద్దతుగా ప్రచారం

చింతపల్లి: ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసుల నాయుడుని ఉపాధ్యా యులు గెలిపించాలని పీఆర్‌టీయూ అధ్యక్షుడు యూవీగిరి అన్నారు. సోమవారం మండలంలో పలు పాఠశాలల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గిడ్డి వరలక్ష్మి, పీఆర్‌టీయూ జిల్లా కౌన్సిలర్ కిముడు దామోదరం, కొర్రు మత్స్యలింగం, ఎస్. దాస్, నాగేశ్వర రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

» కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆదేశం


మాట్లాడుతున్న కలెక్టర్ దినేశ్‌కుమార్

పాడేరు, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 27న జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఎన్నికల అధికారులకు కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నిక లకు సంబంధించి పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు, రూట్, జోనల్ అధికారులతో నిర్వహిం చిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి ప్రకారం మాత్రమే ఎన్నికల నిర్వహణ చేపట్టాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు కేవలం ఎన్నికల సరళిపై మాత్రమే దృష్టి సారిస్తే సరిపోదని, ఇతర వ్యక్తులు లోపలికి రాకుండా చూసు కోవడంతో పాటు మొబైల్స్ వంటివి అనుమతించకూడదన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద సమస్యాత్మక పరిస్థితులు ఏర్పడిన వెంటనే పోలీసులు, ఇతర అధికారుల సహాయం పొందాలన్నారు. బ్యాలెట్ బాక్సులను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలోనే సీలు వేయాలని, ప్రిసైడింగ్ అధికారికి మినహా సిబ్బంది, ఏజెంట్లకు మొబైల్ అనుమతి లేదన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ కౌంటింగ్ సరిచూసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణపై సంపూర్ణమైన అవగాహన ఏర్పరచుకుని, ఎన్నికల కమిషన్ సూచనలు, నిబంధనలను అనుసరించి పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులు అనుసరించాల్సిన అంశాలను జిల్లా రెవెన్యూ అ ధికారి పద్మలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్ వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు, రూట్, జోనల్ అధికారులు పాల్గొన్నారు.

వెదురు వస్తువుల తయారీతో యువతకు ఉపాధి


డిగ్రీ కళాశాలలో విద్యార్థులు వెదురు అల్లికలపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

చింతపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): గిరిజన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం వెదురు ఆర్టికల్స్ తయారీపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు అచ్యుతాపురం మహేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ (ఎన్‌జీవో) ప్రతినిధి ధర్మరెడ్డి ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక డైరీనగర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఐడీబీఐ స్వాలంబన ఫౌండేషన్ సౌజ న్యంతో మహేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ (ఎన్‌జీవో) నిర్వహిస్తున్న వెదురు అల్లికలు తయారీ శిబిరంలో ఆయన ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ డిగ్రీ కళాశాలలో వంద మంది విద్యార్థులు, డైరీనగర్‌లో 30మంది నిరుద్యోగ యువతీ, యువకులకు వెదురు అల్లికలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఏపీ డిపార్టు మెంట్ ఆఫ్ హ్యాండీ క్రాఫ్ట్ స్వయం ఉపాధి కల్పిస్తుందన్నారు. లంబసింగి, తాజంగి, చెరువులవేనం, చింతపల్లి పర్యాటకప్రాంతాల్లో స్వయంగా స్టాల్స్ ఏర్పాటు చేసుకోవ చ్చునన్నారుఅమేజాన్, ఫ్లిప్‌కార్టు ద్వారా మార్కెటింగ్ చేసుకోవచ్చునన్నారు. ఈ యూ నిట్లకు బ్యాంక్ నుంచి రుణాలు కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విజయ భారతి, అధ్యాపకులు లీలాపావని పాల్గొన్నారు.

ఉమానీలకంఠేశ్వరునికి సారె సమర్పణ

పాడేరరూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మహ శివరాత్రి పురష్క రించుకొని పట్ట ణంలోనిపద్మశాలీ సంఘం ఆధ్వ ర్యంలో సోమ వారం ఉమా నీల కంఠేశ్వరస్వామి వారి సమేత రాజరాజేశ్వరి దేవి అమ్మవారి ఆలయానికి సారెను సమర్పించారు. భారీ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్న సంఘం ప్రతినిధులు ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, అర్చకులు రామం పంతులకు పట్టువస్త్రాలతో పాటు సారెను సమర్పించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు, ఆధ్యాత్మిక సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


మానీలకంఠేశ్వరస్వామికి సారెను అందిస్తున్న పద్మశాలి సంఘం ప్రతినిధులు

నెల్లూరు రైల్వే స్టేషన్‌లో గంజాయి స్వాధీనం

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌లో జీఆర్‌పీఎస్ పోలీసులు 10 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చే సుకున్నారు. నిందితుల వివరాలను రైల్వే పోలీసుస్టేషన్‌లో సీఐ కే భుజంగరావు సో మవారం వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా బురుగుబయలు గ్రామానికి చెందిన పూజారి సన్యాసిరావునెల్లూరులోని ప్రధాన రైల్వేస్టేషన్ రెండు, మూడు ప్లాట్ ఫారమ్‌ల మధ్య బ్యాగ్‌తో కూర్చొని ఉన్నాడు. జీఆర్‌పీఎస్ పోలీసులు తనిఖీలు ని ర్వ హిస్తుండగాఅనుమానాస్పదంగా ఉన్న సన్యాసిరావును అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అక్కడ బ్యాగ్‌ను పరిశీలించగా 10 కేజీల ఐదు గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చే శారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రం సిద్ధం

చింతపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలిం గ్ కేంద్రాన్ని సిద్ధం చేసినట్టు స్థానిక ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక జడ్పీ హైస్కూల్‌లో 87వ పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శిం చారు. ఇందులో సదుపాయాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం పరిధిలో 88మంది ఓటర్లు ఉన్నారన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై ఎంపీడీవో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంఈవో-1, 2 పీబీవీవీ ప్రసాద్, గెమ్మెలి బోడం నా యుడు, హెచ్‌ఎం అప్పారావు, ఉపాధ్యాయులు ఊలం వీరభద్రరావు పాల్గొన్నారు.

అన్నసమారాధనకు నిత్యావసర సరకులు వితరణ

పాడేరురూరల్: జిల్లాలోని ప్రముఖ మత్స్యగుండం మత్స్యలింగేశ్వర ఆలయం, అడ్డుమండ, పాడేరు, తుమ్మరిమెట్ట ఆలయాల్లో చేపట్టే అన్నసమారాధనకు ఆదివాసీ విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు టి.మహేశ్వరరావు ఆధ్వర్యంలో 300 కిలోల బియ్యంతోపాటు నిత్యావసర వస్తువులను సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.కృష్ణనాయక్, కె.శివశంకర్, జి. శ్రీరామ్, పి.లక్ష్మేశ్వ రరావు, పి.రాంబాబు, శెట్టి కోటేశ్వరరావు, జనపరెడ్డి శ్రీహర్ష, ఎ.రాజారావు, ఎస్.బాలు, ఎం.కేశవరావుపడాల్, దారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులో సీఆర్‌పీఎఫ్ గస్తీ

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సీఆర్‌పీఎఫ్ పోలీ సులు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గస్తీ నిర్వహించారు. ప్రధాన రహదారి మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహనాలను, ప్రయాణికుల లగేజీలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. బాంబ్‌స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు పెదబయలు, జోలాపుట్టు, కుమడ, సంగడ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులు పొడుగునా తనిఖీలు చేశారు. స్థానిక పోలీసులు రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

వడదెబ్బపై అప్రమత్తం

సీలేరు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): వేసవిలో వడదెబ్బ తగలకుండగా ప్రత్యేక జా గ్రత్తలు తీసుకోవాలని ధారకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. సోమవారం గూడెంకొత్తవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ నేలజర్త గ్రామంలో వైద్యసిబ్బంది ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో మహిళలు, చిన్నా రులు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లా డుతూ వాతావరణంలో మార్పులతో దగ్గు, జలుబు, జ్వరం, అతిసార వ్యాధులు ప్ర బలే అవకాశం ఉన్నదన్నారు. వీటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంఎల్‌హెచ్‌పీ లోవకుమారి, ఏఎన్‌ఎంలు సీత, మత్స్యకొండ పాల్గొన్నారు.

నిర్దిష్ట ప్రణాళికతో పెండింగ్ కేసులు పరిష్కరించండి

» సమీక్షా సమావేశంలో అధికారులకు ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశం



సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : నిర్దిష్ట ప్రణాళికతో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ తుహిన్‌సిన్హా అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా పెండింగ్ కేసులు, గంజాయి కేసులు, దొంగతనాల కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర కేసులకు సంబంధించి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ల వారీగా దర్యాప్తులో ఉన్న పెండింగ్ కేసులను తగ్గించుకోవాలని, వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కరించే దిశగా అరెస్టులు, చార్జిషీట్లు, సమన్లు జారీ చేయాలన్నారు. దొంగతనాల నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకుని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, దొంగతనాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్డు యాక్సిడెంట్ డేటా బేస్ (ఐఆర్ఏడీ) ద్వారా రోడ్డు ప్రమాదాల డేటాను విశ్లేషించి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ దేవప్రసాద్, మోహనరావు, నర్సీపట్నం డీఎస్పీ పోతురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బహిష్కరణపై ఓ కుటుంబం ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడుతున్న కుటుంబ సభ్యులు

అనకాపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : సామాజిక బహిష్కరణ చేసి తమను అవమానిస్తున్నారంటూ అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ ఆసుపత్రి సమీపం దొమ్మర వీధికి చెందిన పార్వతి తన కుమార్తె భవనేశ్వరి, కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. కుటుంబ పెద్దలు ఎ.శ్రీను, రెడ్డి అన్నవరం, రెడ్డి అప్పలరాజు, పసుపులేటి శ్రీను, నెల్లూరి నాగేశ్వరరావు, పసుపులేటి సూరిబాబు, అమరశెట్టి అప్పారావులు తమను సామాజిక బహిష్కరణ చేసి వేధిస్తున్నారంటూ ఆరోపించారు. కలెక్టరేట్ ఎదుట ప్రధాన గేటు ముందు బైఠాయించి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. వెంటనే కలెక్టరేట్ అధికారులు స్పందించి ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆందోళనచేయరాదని సర్దిచెప్పారు. అనంతరం వారినుంచి ఫిర్యాదు తీసుకొని ఆందోళనను విరమింపజేశారు. సామాజిక బహిష్కరణ చేసిన వ్యక్తులపై తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

గంజాయి కేసులో నిందితులకు పదేళ్లు జైలు శిక్ష

» ఒక్కొక్కరికి రూ. లక్ష జరిమానా

అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : గంజాయి రవాణా చేస్తూ అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన నిందితులకు అనకాపల్లి పదవ అదనపు జిల్లా కోర్టు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానాను విధించిందని ఎస్పీ తుహిన్‌సిన్హా సోమవారం తెలిపారు. 2021వ సంవత్సరంలో గంజాయి రవాణా చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం చాకలిపేట గ్రామానికి చెందిన ఆరిపాక నాగేంద్ర, ముంచంగిపుట్టు మండలం వందనాపల్లి గ్రామానికి చెందిన కొర్రా సింహాద్రి, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కిదిలే గ్రామానికి చెందిన బాధ ఆనంద్, ఇదే జిల్లా పెదవాంచరంగి గ్రామానికి చెందిన బచ్చలి వెంకన్న, తూర్పు గోదావరిజిల్లా గొల్లప్రోలు పంచాయతీ శివారు కొండపల్లి గ్రామానికి చెందిన షేక్ నజీర్‌వల్లీలు అనకాపల్లి టౌన్ పోలీసులకు పట్టుబడ్డారన్నారు. వీరిపై అప్పట్లో కేసు నమోదు చేసి హాజరుపర్చగా, సోమవారం ఒక్కొక్కరికి పది సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని ఎస్పీ వివరించారు.

సంపద కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయం

కశింకోట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీల్లో ఉన్న సంపద కేంద్రాల నిర్వహణ ద్వారా ఆయా పంచాయతీలకు మరింత ఆదాయం సమకూర్చవచ్చునని ఎంపీడీవో రవికుమార్ అన్నారు. పేరంటాలపాలెం, జోగారావుపేట గ్రామాల్లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యదర్శుల శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం, సేంద్రియ ఎరువు తయారు చేయడం, వాటిని అమ్మకాల గురించి వివరించారు. ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామచంద్రరావు, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

'కాలానుగుణంగా విద్యా బోధన సాగాలి'

సబ్బవరం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : కాలానుగుణంగా వచ్చే మార్పులను దృష్టిలో పెట్టుకొని అధ్యాపకులు తమ బోధనా పద్ధతులను మెరుగుపర్చుకోవాలని సబ్బవరం దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు అన్నారు. డీఎస్ఎన్ఎల్‌యూ, ఎన్‌సీఈఆర్‌టీ సంయుక్త ఆధ్వర్యంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, అధ్యాపకులకు ఐదురోజుల శిక్షణ శిబిరాన్ని ఇక్కడి న్యాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభించి మాట్లాడారు. ప్రతి రంగంలోనూ అభివృద్ధి అనేది ముఖ్యమన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ డాక్టర్ శిల్పా మనోజ్ఞ, డాక్టర్ లలిత, డాక్టర్ బాలాజీ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి అధ్యాపకులు పాల్గొన్నారు.

'నిబంధనలు పాటించని వ్యాపారుల లైసెన్స్ రద్దు'

తుమ్మపాల, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మేజర్ పంచాయతీ తుమ్మపాల పరిధిలోని వ్యాపారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని పంచాయతీ ఈవో ఈశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం ఇక్కడ వ్యాపారులతో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. మెయిన్ రోడ్డును ఆనుకొని వ్యాపారాలు చేస్తున్నవారు డివైడర్లపై చెత్త వేయడం తగదన్నారు. అలాగే చేపలు, కోళ్ల వ్యాపారులు వాటి వ్యర్థాలను ఎక్కడికక్కడ వేయరాదన్నారు. నిబంధనలు పాటించని వారిని గుర్తించి వారి వ్యాపార లైసెన్సులు రద్దు చేయించడంతో పాటు కరెంట్ కనెక్షన్‌లను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

సబ్బవరం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండలం లోని అసకపల్లి శివారు నక్కవానిపాలెం వద్ద సుమారు ఎకరా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆరోపిస్తూ ఆ గ్రామ శివారు సున్నంబట్టీలకు చెందిన అడపా గణేశ్‌కుమార్ సోమవారం డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్.అప్పారావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై రెవెన్యూ ఉద్యోగులకు పలువురు గ్రామస్థులు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. తక్షణమే స్పందించి ఆ భూమిని కాపాడాల్సిందిగా కోరారు. అదే విధంగా సర్వే నెంబరు 87లోని ప్రభుత్వ భూమిలో కూడా షెడ్లు నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. అలాగే, రాత్రి వేళల్లో కొంతమంది సర్వే నెంబరు ఒకటిలో గల వజ్రాల మెట్టలో ఇష్టానుసారంగా గ్రావెల్ తవ్వేస్తున్నారని తెలిపారు. వీటికి పలువురు రెవెన్యూ ఉద్యోగులు సహకారం అందిస్తున్నారని ఆరోపించారు.

శైవక్షేత్రాలకు కొంగొత్త శోభ

» మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు

» వేడుకలకు భారీ ఏర్పాట్లు చేపట్టిన నిర్వాహకులు

» 26వ తేదీ వేకువజాము నుంచి విశేష పూజలు ఆరంభం



రంగులతో తీర్చిదిద్దిన అనకాపల్లిలోని కాశీవిశ్వేశ్వరుని ఆలయం



విద్యుద్దీపకాంతులతో భోగలింగేశ్వరుని ఆలయం

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మహా శివరాత్రి ఉత్సవాలకు శైవక్షేత్రాలు ముస్తాబవుతున్నాయి. అనకాపల్లి పట్టణంలోని పురాతనమైన కాశీవిశ్వేశ్వర, భోగలింగేశ్వర, సిద్ధిలింగేశ్వర ఆలయాలను బుధవారం జరిగే ఈ వేడుకలకు సంబంధించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. రంగులు వేయడంతో పాటు వివిధ రకాల పుష్పాలతో అలంకరిస్తున్నారు. విద్దీపాలంకరణ పనులు చేపడుతున్నారు. కాశీవిశ్వేశ్వరుని ఆలయంలో 1865లో విగ్రహ ప్రతిష్ఠ చేపట్టారు. 1965వ సంవత్సరంలో ఓ బాటసారి కాశీ నుంచి తీసుకువచ్చిన శివలింగం వేల్పులవీధిలో వదిలేసి కాలం చెందగా, ఆ శివలింగాన్ని అనకాపల్లికి చెందిన తాటికొండ నూకయ్యశెట్టి అదే ఏట శైవాగమ సంప్రదాయ ప్రకారం ఆలయ నిర్మాణం చేసి ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఏటా జ్యేష్ఠశుద్ధ ఏకాదశినాడు స్వామివారికి వార్షిక కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కార్తీకమాసం, మహాశివరాత్రి పర్వదినాల్లో భక్తులు అధిక సంఖ్యలో పూజలు చేస్తారు. శివరాత్రి రోజున ఆలయంలో వేకువజామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిస్తారు. సాయంత్రం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే, భోగలింగేశ్వరస్వామి ఆలయాన్ని కాకర్లపూడి రాజ్యాధిపతి అయిన కాకర్లపూడి అప్పలరాజు 1611వ సంవత్సరంలో స్వయంభూగా వెలిసిన శివలింగాన్ని చూసి 1614లో నిర్మాణం చేపట్టారు. దేవాలయంలో శైవాగమ సంప్రదాయ ప్రకారం నిత్యపూజా కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారు. అనంతరం సర్వకామదాంబ అమ్మవారిని ప్రతిష్ఠించి ఫాల్గుణ శుద్ధపౌర్ణమి రోజున స్వామివారికి నేత్రపర్వంగా కల్యాణం జరుపుతుంటారు. మహాశివరాత్రి, కార్తీకమాసంలో ప్రత్యేక పూజలు జరుపుతారు. ఆలయంలో శివరాత్రి సందర్భంగా వేకువజాము నాలుగు గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. అదేవిధంగా సిద్ధిలింగేశ్వర ఆలయం, శారదానది ఒడ్డున గల ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయం, కొబ్బరికాయల మార్కెట్ వద్ద గల శివాలయంతో పాటు దిబ్బవీధిలోని నాగేంద్ర స్వామి ఆలయంలో కూడా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. అదేవిధంగా స్థానిక లక్ష్మీదేవిపేట రైల్వేగేటు సమీపంలో ఆదిశేష శివాలయంలో శివరాత్రికి ఏర్పాట్లు చేడుతున్నట్టు నిర్వాహకులు సద్గురు రాజర్షి ఆత్మానందస్వామి తెలిపారు. ఆ రోజు పదకొండు అడుగుల శివలింగం ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించనున్నామన్నారు. సాయంత్రం ఐదు గంటలకు 108 నక్షత్ర దీపజ్యోతులమాల వెలిగించడం జరుగుతుందన్నారు.

సబ్బవరం మండలంలో...

సబ్బవరం : మండలంలోని శివాలయాలను మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు తీర్చిదిద్దుతున్నారు. పెదనాయుడుపాలెం సమీపంలోని పురాతన గణపతి, భ్రమరాంబిక కాలభైరవ నవగ్రహ సహిత మల్లికార్జునస్వామి ఆలయం ముస్తాబైంది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం ఉదయం నుంచి విశేష పూజలు ప్రారంభం కానున్నాయి. 27న రుద్రహోమం, 28న ఆలయ వార్షికోత్సవం సందర్భంగా భ్రమరాంబిక మల్లికార్జునస్వామి కల్యాణం జరపనున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన అనంతరం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, తెప్పోత్సవం నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. మల్లికార్జునస్వామి ఆలయానికి సంబంధించి స్థల పురాణం ఇలా ఉంది. మల్లికార్జునస్వామి ఆలయం గణపతిపురంలో వందల ఏళ్ల క్రితం నిర్మితమైందని పెద్దల కథనం. అందుకు అనేక ఆనవాళ్లు ఆలయ సమీపంలోని కోనేరులో బయల్పడ్డాయి. ఇరవై ఏళ్ల క్రితం గ్రామస్థులు అక్కడికి సమీపంలో ఉన్న కోనేరు వద్ద రహదారి నిమిత్తం తుప్పలు, డొంకలు తొలగించేందుకు తవ్వకాలు జరుపుతుండగా ఆ తవ్వకాల్లో సుమారు ఆరు అడుగులు పొడవు ఉన్న శివలింగం ఆకారంలో ఉన్న గుండ్రని చిన్నరాయి పైకి కనిపించింది. ఈ విషయాన్ని గ్రామ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లారు. పెద్దలంతా కలిసి లింగాకారంలో ఉన్న రాయిని తవ్వడం మొదలు పెట్టారు. అలా తవ్వుతుండగా ఆరు అడుగులు పొడవు కలిగిన పురాతన శివలింగం బయల్పడింది. అప్పుడు అక్కడే ప్రతిష్ఠించి ప్రజలు పూజలు చేయడం మొదలు పెట్టారు. కోనేరు గట్టుపై మల్లికార్జునస్వామి ఆలయం ఉండేదని, రానురాను శిథిలమైనట్లు పెద్దలు కొంత మంది తెలిపేవారు. ఆలయానికి సంబంధించిన అవశేషాలు కోనేరులో ఉండవచ్చని కూడా వివరించారు. తరువాత కొన్నేళ్లకు ఉపాధి పథకంలో భాగంగా కోనేరు అభివృద్ధి పనులు చేస్తుండగా ఆలయం శిథిలాలు బయటపడ్డాయి. ఇటీవల గ్రామస్థులు మల్లికార్జున స్వామికి ఆలయం కూడా నిర్మించారు. ఈనెల 28న ఆలయ వార్షికోత్సవం జరగనుంది.



సబ్బవరం : పెదనాయుడుపాలెం మల్లికార్జున ఆలయంలో శివలింగం

భవన నిర్మాణ కార్మికుల ఆందోళన



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జీవో నంబరు 17ను ప్రవేశపెట్టి సంక్షేమ బోర్డు నుంచి రూ. 1200 కోట్ల నిధులు దారి మళ్లించి సంక్షేమబోర్డును నిర్వీర్యం చేశారన్నారు. కూటమి అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభిస్తామని, పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ దిశగా తక్షణమే చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చిన్ని సత్తిబాబు, పల్లా నరసింగరావు, మొల్లి చిలుకు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్ బాధితులు నిరసన



భూములు ఇచ్చిన ప్రదేశంలో టెంట్ వేసిన నిరసన తెలుపుతున్న బాధితులు

కొత్తూరు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలంలోని కుంచంగి ల్యాండ్ పూలింగ్ బాధితుల పట్ల అధికారులు నిర్లక్ష్యం చూపడం తగదని ఆరోపిస్తూ వారంతా ఆందోళన చేపట్టారు. ఈ మేరకు సోమవారం కుంచంగి, రొంగలివానిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చిన చోటే టెంట్ వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఇచ్చిన భూములకు రిజిస్ట్రేషన్ చేయడానికి తాత్సారం చేయడం తగదన్నారు. గత నెల 24 నుంచి పదిరోజుల పాటు నిరసన తెలియజేస్తే త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో విరమించాన్నారు. ఈసారి రిజిస్ట్రేషన్లు చేయకుంటే రిలే నిరాహార దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. తక్షణమే భూములకు బదులుగా ఇచ్చిన స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు బొడ్డు లక్ష్మి, గొంతిన ఈశ్వరమ్మ, నాగమణి, ప్రసాద్, కోటేశ్వరరావు, లక్ష్మి, లీలావతి, పార్వతి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా బోయమాంబ ఆలయ వార్షికోత్సవం



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

పరవాడ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : పి.బోనంగి పంచాయతీ వీఎల్ఎన్ పురంలో బోయమాంబ ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వేకువజాము నుంచి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్ దంపతులతో పాటు మాజీ సర్పంచ్ రాయవరపు దేముడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు డెక్క శ్రీనివాసరావుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. ఇదిలావుంటే, పరవాడ ప్రజల ఆరాధ్య దేవత పరదేశిమాంబ అమ్మవారి పండుగను మంగళవారం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఉత్సవ కమిటీ ప్రతినిధులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. వేకువజాము నుంచి విశేష పూజలు ప్రారంభం కానున్నాయన్నారు.

అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం

కశింకోట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : జి.భీమవరంలో అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. కూటమి నాయకులు కాయల మురళీ, కలగ సోమేశ్వరరావు, ఆనాల తాతయ్యనాయుడు, రెడ్డి సూర్యనారాయణ, కరణం గోవింద, ద్వారపురెడ్డి సత్తిబాబు, విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం పెంచండి

» పోలవరం కాలువకు భూములిచ్చిన రైతులు విజ్ఞప్తి

» సమావేశంలో డిమాండ్ల పై వినతి

కొత్తూరు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : పోలవరం కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు మూడు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని ఆయా రైతులు డిమాండ్ చేశారు. అనకాపల్లిలోని బైపాస్ రోడ్డు పక్కన ఉన్న బుద్ధ గంగునాయుడు దిబ్బ వద్ద సోమవారం అనకాపల్లి అర్బన్ సౌత్-1 రెవెన్యూ పరిధిలో రైతులతో పోలవరం కాలువ సీనియర్ అసిస్టెంట్ జి.రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. ఈ ప్రాంతంలో సుమారు యాభై మందికి పైగా రైతులు ఉన్నారని వారందరికీ 15.7 ఎకరాల భూమి కేటాయింపు జరిగిందని చెప్పారు. అంతేకాకుండా వారందరికీ అవార్డు విచారణ నోటీసులు అందజేశామని తెలిపారు. రైతులకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తమకు దరఖాస్తు రూపంలో విన్నవిస్తే సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర కంటే మూడు రెట్లు పెంచి ఇవ్వాలని ఆయా రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మద్దాల రాజు, పెంటకోట సరోజిని, కాండ్రేగుల ప్రసాద్, విఆర్ఏ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



రైతులతో సమావేశమైన పోలవరం కాలువ సీనియర్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్

పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నా పత్రాలు



ప్రశ్నా పత్రాలను పరిశీలిస్తున్న వివిధ కళాశాలల అధ్యాపకులు

అనకాపల్లి టౌన్/తుమ్మపాల, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీస్ స్టేషన్‌కు సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షల ప్రశ్నా పత్రాలు చేరాయి. మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. పట్టణంలోని ఏఎంఏఎల్ కళాశాల, సంయుక్త కళాశాల, డాక్టర్ హిమశేఖర్ కళాశాల, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కళాశాల, ఆదినారాయణ మహిళా కళాశాల, చైతన్య కళాశాల, నారాయణ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లలో ఆయా అధికారులు తలమునకలై ఉన్నారు. పరీక్షలకు అవసరమైన ప్రశ్నాపత్రాలు చేరడంతో అధ్యాపకులు పరిశీలించి పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు.



ఆర్టీసీ డిపోలో వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం ప్రతినిధులు

పరీక్షల సమయాల్లో ఉచిత బస్సులు ఏర్పాటుకు వినతి

ఇదిలావుంటే, టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల సమయాల్లో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉచితంగా బస్సులను ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆర్టీసీ డిపోలో అధికారిణి కె.పద్మావతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బాబ్జి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ప్రైవేటు వాహనదారులు అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తున్నారని వివరించారు. ఈ తరుణంలో విద్యార్థులు పరీక్షలకు సకాలంలో చేరుకునేందుకు ఉచితంగా బస్సులను ఏర్పాటు చేయాలన్ని విన్నవించారు. జిల్లా నాయకులు ఫణేంద్ర కుమార్, వియ్యపు రాజు, శ్రీను, సింహాద్రి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోటరీ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం



కేక్ కటింగ్‌లో పాల్గొన్న రోటరీ ప్రతినిధులు

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : రోటరీ క్లబ్ 120వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఇక్కడ క్లబ్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. గవరపాలెం ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణులకు రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సాయిబాబా మందిరంలో పేదలకు అన్నసమారాధన జరిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సరిపల్లి రాజేష్, అనిల్, డాక్టర్ సురేష్‌కుమార్, రవిరాం జవహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మకు మద్దతుగా ప్రచారం

» ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయాలని కూటమి నేతలు విజ్ఞప్తి



గుల్లేపల్లి స్కూల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న గండి బాబ్జీ తదితరులు

సబ్బవరం/పరవాడ/అనకాపల్లి టౌన్/తుమ్మపాల, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మద్దతుతో బరిలో నిలిచిన పాకలపాటి రఘువర్మను గెలిపించాలని పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, ఏపీ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ కోరారు. మండలంలోని గుల్లేపల్లి లో గల అక్షర పాఠశాలలో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు గండి వంశీదీప్, గండి దేముడు, బలిరెడ్డి అప్పారావు, కర్రి కనకరాజు, అంగటి నానాజీ, బి. నారాయణమూర్తి, అమరపిన్ని నర్సింగరావు, రవి, చరణ్, సత్యనారాయణ, రాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

అలాగే, పరవాడ మండలం దేశపాత్రునిపాలెంలో రఘువర్మకు మద్దతుగా జీవీఎంసీ 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులతో కలిసి దేశపాత్రునిపాలెం, లంకెలపాలెం తదితర ప్రాంతాల్లోని ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయాల్సిందిగా కోరారు. కూటమి నాయకులు, ఏపీటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా, అనకాపల్లి పట్టణంలోని పలు పాఠశాలల్లో రఘువర్మకు మద్దతుగా కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. బాలికోన్నత పాఠశాల, జీవీఎంసీ హైస్కూల్, సంయుక్త డిగ్రీ కళాశాల, గాంధీనగరం జీవీఎంసీ హైస్కూల్ తదితర ప్రాంతాల్లో ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాల్సిందిగా కోరారు. ఈ ప్రచారంలో బీఎస్ఎంకే జోగినాయుడు, పీలా నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రఘువర్మ విజయానికి ఉపాధ్యాయులంతా సహకారం అందించాలని నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు బుడుమూరి గోవింద కోరారు. దిబ్బపాలెం, సీహెచ్ఎన్ అగ్రహారం పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి రఘువర్మకు మొదటి ప్రాధాన్య ఓటు వేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

శివాలయం పునర్నిర్మాణానికి విరాళం

సబ్బవరం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం సబ్బవరంలోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి ఇక్కడి శివారు పెదనాయుడుపాలేనికి చెందిన సబ్బవరపు సత్యనారాయణ సోమవారం రూ.72,116ల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దంగేటి నాగేశ్వరరావు, ప్రకాశ్, గెడ్డం కృష్ణ, బర్ల రమణలతో పాటు నార పాడు కృష్ణ తదితరులు సన్మానించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తుమ్మపాల, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : సినీ హీరో నాని జన్మదిన వేడుకల్లో భాగంగా అనకాపల్లి పట్టణ నాని ఫ్యాన్స్ సోమవారం గాంధీనగరంలో గల సత్యసాయి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు సురేష్, రాజా, సాయి, నాని, ప్రవీణ్, చరణ్‌సాయి, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



హరహర మహాదేవ


నేటి నుంచి చోడవరం స్వయంభూ గౌరీశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు

చోడవరం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రాల్లో ఒకటైన స్థానిక స్వయంభూ గౌరీశ్వరాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఆరు వందల సంవత్సరాల పైబడి చరిత్ర కలిగిన గౌరీశ్వరాలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలు వచ్చే నెల ఒకటో తేదీ వరకు కొనసాగుతాయి. ఉత్సవ కమిటీ చైర్మన్ గూనూరు సురేశ్ సారథ్యంలోని ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలోని అర్చక బృందం ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఏటా గౌరీశ్వరాలయం వద్ద జరిగే ఈ జాతరకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతుండడం విశేషం. ఈ ఆలయానికి కొడమంచిలి వంశీకులు ప్రధాన అర్చకులుగా వ్యవహరిస్తూ వస్తున్నారు.

గౌరీశ్వరాలయానికి ఆరు వందల ఏళ్ల చరిత్ర

పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వరాలయానికి ఆరు వందల సంవత్సరాల చరిత్ర ఉంది. స్థల పురాణం ప్రకారం.. సుమారు ఆరు వందల సంవత్సరాల క్రితం ఈ ప్రాంత పాలకుడు గౌరీశ్వరుడు అనే శివభక్తుడికి శివుడు కలలో కనిపించి కోటకు తూర్పుదిక్కున గంగాదేవితో కలిసి కొలువై ఉంటానని చెప్పారు. తరువాత కలలో కనిపించిన ప్రదేశంలో రాజు తవ్వకాలు నిర్వహించగా, చుట్టూ గంగతో నిండి ఉన్న ప్రదేశంలో నాలుగు అడుగుల ఎత్తైన శివలింగం కనిపించింది. అదే ప్రాంతానికి కొద్ది దూరంలో నందీశ్వరుడి విగ్రహంతో పాటు ద్వారపాలకుల విగ్రహాలు కనిపించాయి. దీంతో విగ్రహాలు, శివలింగం కనిపించిన ప్రదేశంలో రాజు గౌరీశ్వరుడు శివాలయాన్ని నిర్మించి ఘనంగా పూజలు నిర్వహించారు. అయితే కాలక్రమంలో చోళరాజుల పాలనలో ఈ ప్రాంతంలో తురుష్కులు సాగించిన దండయాత్ర సందర్భంగా ఈ శివాలయం ఆక్రమణకు గురైంది. తురుష్కుల దాడిలో ఆలయంలోని శివలింగం ధ్వంసం కావడంతో ఆగ్రహించిన నందీశ్వరుడు తురుష్కుని సేనలను తొక్కి చంపినట్టు చెబుతారు. ఆ తరువాత రాజు గౌరీశ్వరుడు ధ్వంసమైన శివలింగం స్థానంలో కొత్త లింగం ప్రతిష్ఠించాలని చేసిన ప్రయత్నాలకు అడ్డుచెప్పిన శివుడు శివలింగానికి యథావిధిగానే ఉంచాలని ఆదేశించడంతో అప్పటి నుంచి శిథిల శివలింగానికే పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయంలో తురుష్కుల దాడికి గురైన శివలింగమే ఇప్పటికీ ఉంది. స్వయంగా భువి నుంచి బయటపడినందున ఈ ఆలయం స్వయంభూ ఆలయంగానూ, రాజు గౌరీశ్వరుడి పేరుతో కలిసి వచ్చేలా ఈ ఆలయం స్వయంభూ గౌరీశ్వరాలయంగా పిలుస్తారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా గౌరీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు జరగనున్నాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.






విశేష అలంకరణలో చోడవరంలోని స్వయంభూ గౌరీశ్వరుడు, స్వయంభూ గౌరీశ్వరాలయం

కల్యాణపులోవలో విస్తృత ఏర్పాట్లు

- భక్తుల రద్దీకి అనుగుణంగా 55 ఆర్టీసీ బస్సులు

రావికమతం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రలో ప్రముఖ శైవక్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన కల్యాణపులోవ పోతురాజుబాబు, పెద్దింటమ్మ వార్ల ఉత్సవాలు ఈ నెల 26 నుంచి 28 వరకు నిర్వహించేందుకు అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 200 ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయం వద్ద జాగరణ చేసి, ఎగువనున్న రిజర్వాయర్‌లో పుణ్య స్నానాలు చేసి కల్యాణపు పోతురాజు బాబును దర్శించుకుంటే సకల కష్టాలు తొలగి సిరి సంపదలు, సుఖ సంతోషాలు కలుగుతాయని, అలాగే పెద్దింటమ్మ దర్శించుకోవడం ద్వారా సంతానం లేనివారికి సంతానం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మహాశివరాత్రి జాగరణ చేసి పోతురాజుబాబు, పెద్దింటమ్మవార్లను దర్శించుకునేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నలుమూలల నుంచి సుమారుగా మూడు లక్షల మంది వరకు భక్తులు తరలి రానున్నారని అధికారులు అంచనాలు వేసి అందుకు తగినట్టుగా అన్ని ఏర్పాట్లు చేశారు.



కల్యాణపులోవలో పోతురాజు బాబుగా పూజలందుకుంటున్న శివలింగం

జాతరకు ఏర్పాట్లు పూర్తి

కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాల మేరకు నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ పర్యవేక్షణలో దేవదాయ, పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే కల్యాణపులోవ ఉత్సవాల కోసం మూడు రోజుల పాటు 55 ప్రత్యేక సర్వీసులను నడుపుతామని నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజరు ఎంఎస్ఎంఎస్ ధీరజ్ తెలిపారు. కాగా సుమారు 350 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి తెలిపారు. ఆటోలు, కార్లను దొండపూడి రాజా వద్దే నిలిపివేయాలని కొత్తకోట సీఐ కోటేశ్వరావును ఆమె ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మహాశివరాత్రికి పంచదార్ల ముస్తాబు






పంచదార్లలో ఫణిగిరిపై ఉమాధర్మలింగేశ్వరస్వామి ఆలయం. (ఇన్‌సెట్‌లో) ఆలయంలో ఉమాధర్మలింగేశ్వరుడు

రాంబిల్లి, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి ఉత్సవాలకు మండలంలోని పంచదార్లలో ఉమాధర్మలింగేశ్వరస్వామి, రాధామాధవస్వామి ఆలయాలు ముస్తాబయ్యాయి. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఎండబారిన పడకుండా షామియానాలు వేస్తున్నారు. ఉచిత తాగునీరు, ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్టు దేవదాయ శాఖ అధికారి సాంబశివరావు తెలిపారు.

జిల్లాలో అత్యంత ప్రాచీన శివాలయాల్లో పంచదార్ల క్షేత్రం ఒకటి. క్రీస్తు శకం 13వ శతాబ్దంలో ఇక్కడ రాధామాధవస్వామి, ఉమాధర్మలింగేశ్వరస్వామి ఆలయాలను తూర్పు చాళుక్యులు నిర్మించినట్టు శాసనాలు చెబుతున్నాయి. కాశీవిశ్వేశ్వరస్వామివారి ఆలయాన్ని 11వ శతాబ్దంలో విశ్వేశ్వర చక్రవర్తి నిర్మించాడు. రాధామాధవస్వామి ఆలయ గర్భంలో నిత్యం ఐదు ధారలు ప్రవహిస్తుంటాయి. ఇందులో ప్రధాన ధారను ఆకాశగంగ పిలుస్తుంటారు. ఐదు ధారలుగా నీరు వస్తుండడంతో ఈ ప్రదేశానికి 'పంచదార్ల' అని పేరు ఏర్పడింది. ప్రాచీన శైవక్షేత్రం కావడంతో మహాశివరాత్రికి ఉమ్మడి విశాఖ జిల్లా అంతట నుంచి భక్తులు వస్తుంటారు. ఆకాశగంగ వద్ద పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం ఫణిగిరిపై ఉమాధర్మలింగేశ్వరస్వామిరిని దర్శించుకుని పూజలు చేస్తారు. ఈ క్షేత్రంలో కొలువుదీరిన సహస్ర లింగేశ్వరస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి, రాధామాధవస్వామిని కూడా దర్శించుకుంటారు.



భక్తులు స్నానాలు ఆచరించే కల్యాణపులోవ రిజర్వాయర్

పల్సస్ ఉద్యోగుల ఆందోళన

- నాలుగు నెలల పెండింగ్ జీతాలు అడిగితే ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారని ఆరోపణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): రుషికొండ ఐటీ పార్కులోని 'పల్సస్' హెల్త్ టెక్ కంపెనీ ఉద్యోగులు జీతాల కోసం సోమవారం ఆందోళనకు దిగారు. నాలుగు నెలల జీతం తక్షణం చెల్లించాలని, పీఎఫ్ విత్‌డ్రా చేసుకునేలా అవకాశం ఇవ్వాలని నినాదాలు చేశారు. నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని, మానసికంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. జీతాల గురించి అడిగితే మరునటిరోజు ఉద్వాసన పలుకుతున్నారన్నారు. ఉద్యోగుల ఆందోళన గురించి సమాచారం అందడంతో పీఎంపాలెం సీఐ బాలకృష్ణ, ఎస్ఐ కె.భాస్కరరావులు కంపెనీ వద్దకు చేరుకున్నారు. యాజమాన్యానికి, ఉద్యోగులకు మధ్య చర్చల కోసం ప్రయత్నించారు. అయితే యాజమాన్యం రాకపోయేసరికి ఉద్యోగులు ఆందోళన ఉధృతం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ కంపెనీకి సీఈవోగా గేదెల శ్రీనుబాబు, ఎండీగా శంకర్ వ్యవహరిస్తున్నారు.

వాల్తేరు డీఆర్ఎంగా లలిత్ బొహ్రా బాధ్యతల స్వీకారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం)గా లలిత్ బొహ్రా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ గత ఏడాది నవంబరు 17న ముంబైలో ఒక కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ సీబీఐకి చిక్కిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కొత్త వారిని నియమించకుండా అదనపు డీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహూకు బాధ్యతలు అప్పగించారు. ఇటీవలె లలిత్ బొహ్రాను నియమిస్తున్నట్టు ప్రకటించారు. ఆయన సోమవారం వచ్చి విధుల్లో చేరారు. ఇక్కడికి వచ్చే ముందు ఆయన రెన్యూవబుల్ ఎనర్జీ విభాగంలో జాయింట్ సెక్రటరీ హోదాలో పనిచేశారు. ఐఆర్‌టీఎస్ 1998 బ్యాచ్‌కు చెందిన లలిత్ బొహ్రా రైల్వేలో చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా, చీఫ్ పాసింజర్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్‌గా, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా, డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా, కంటెయినర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు.

'ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి'

అనకాపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో పీఓలు, ఏపీఓలు, సిబ్బందికి నిర్వహించిన రెండో విడత శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ, జిల్లాలో 2,885 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు సిబ్బంది ఎవరూ బయటకు వెళ్లకూడదని స్పష్టం చేశారు. అనంతరం జరిగిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ శిబిరంలో కలెక్టర్ మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు, సాధారణ పరిశీలకుల నియంత్రణ, పర్యవేక్షణలో పనిచేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉల్లంఘనలు జరిగితే పరిశీలకుల దృష్టిలో పెట్టాలన్నారు. డీఆర్‌ఓ సత్యనారాయణరావు, ట్రైనీ ప్రోగ్రామ్ అధికారులు, డీపీఆర్‌సీ జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

పోలింగ్ రోజున ప్రత్యేక సీఎల్

అనకాపల్లి కలెక్టరేట్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో పనిచేస్తూ జిల్లాలో ఓటర్లుగా నమోదు చేసుకున్న ఉపాధ్యాయులకు ఈ నెల 27వ తేదీన ప్రత్యేక క్యాజువల్ లీవు మంజూరు చేస్తున్నట్టు కలెక్టర్ విజయకృష్ణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం అయిన అనకాపల్లి జీవీఎంసీ హైస్కూల్‌తోపాటు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కళాశాలలు, పాఠశాలలకు ఈ నెల 26, 27 తేదీల్లో సెలవు ప్రకటించినట్టు ఆమె తెలిపారు.

దీపం-2పై ఫిర్యాదులు వస్తే చర్యలు

- జాయింట్ కలెక్టర్ జాహ్నవి

అనకాపల్లి కలెక్టరేట్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): దీపం-2 పథకం కింద లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నదని, సిలిండర్ల పంపిణీలో నిర్ణీత ధర కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో పౌరసరఫరాల అధికారులు, వంట గ్యాస్ కంపెనీల డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం దీపం-2 పథకంపై ఐవీఆర్ఎస్ విధానంలో ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నదని, ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీకి సంబంధించి అందిన ఫిర్యాదులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సిలిండర్ల డెలివరీ సిబ్బంది, గ్యాస్ వినియోగదారుల నుంచి ఎక్కువ డబ్బులు వసూలు చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత డీలర్లదేనని ఆమె స్పష్టం చేశారు. నిర్ణీత ధర కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేసినట్టు ఫిర్యాదులు వస్తే.. ప్రతి ఫిర్యాదుకు రూ.5 వేల చొప్పున అపరాధ రుసుం విధించాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. గ్యాస్ సిలిండర్‌ను డెలివరీ చేసే సమయంలో తూనిక యంత్రంతో తూచి వినియోగదారులకు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పీవీఎస్ఎస్ మూర్తి, తూనికలు-కొలతల శాఖ సహాయ కంట్రోలర్ బి.రామచంద్రరావు, పౌరసరఫరాల డీటీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ జాహ్నవి

నూకాంబిక జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి



పవన్‌కల్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కొణతాల



రాట ఉత్సవంలో అర్చకులు, అధికారులు

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఎమ్మెల్యే కొణతాల వినతి

కొత్తూరు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి నూకాంబిక అమ్మవారి జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని కోరుతూ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సోమవారం రాజధానిలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నూకాంబి అమ్మవారి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తింపు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని గత ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విషయాన్ని కొణతాల గుర్తు చేశారు.

నూకాంబిక అమ్మవారి జాతరకు రాట ఉత్సవం

అనకాపల్లి టౌన్ : స్థానిక నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరకు సోమవారం రాట ఉత్సవం నిర్వహించారు. అంతకుముందు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ డీసీ కార్యాలయం సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, అనకాపల్లి జిల్లా సహాయ కమిషనర్ సుధారాణి, శేఖర్‌బాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేతలో అధికారులు పక్షపాతం

... 5వ పేజీ తరువాయి

కొంత మంది వైసీపీ నేతలు ఈ స్థలాల్లో రాత్రికి రాత్రి పునాదులు తవ్వి అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు పనిముట్లను సిద్ధం చేశారు. దీనిపై 'ఆగని ఆక్రమణలు' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితం కావడంతో రెవెన్యూ సిబ్బంది స్పందించి సోమవారం ఎక్స్‌కవేటర్‌తో వచ్చి అక్రమ నిర్మాణాల్లో కొన్నింటిని మాత్రమే తొలగించారు. కాగా అచ్చియ్యపేటలో గ్రామ కంఠం భూమిని కబ్జా చేసి షాపుల నిర్మాణం చేపట్టారు. రెవెన్యూ అధికారులు వీటిని తొలగించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. దీనిపై తహసీల్దార్ విజయకుమార్‌ను వివరణ కోరగా, ఇంటి నిర్మాణాలకు సంబంధించి నోటీసులు జారీ చేసి, వారి వద్ద ఉన్న పట్టాలను పరిశీలించిన తరువాత తగిన చర్యలు తీసుకుంటానని బదులిచ్చారు.

హోరా హోరీగా ఎమ్మెల్సీ పోరు

... 5వ పేజీ తరువాయి

గాదె శ్రీనివాసులనాయుడుకు కొన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఉన్న ఒక ఉపాధ్యాయ సంఘం శ్రీనివాసులనాయుడుకు మద్దతు ప్రకటించడంతో ఆయన తరపున బీజేపీ నాయకుడు పీఎన్‌వీ మాధవ్ ప్రచారం చేస్తున్నారు. ఇంకో అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి తరఫున కొన్ని ఉపాధ్యాయ సంఘాలు, వామపక్ష పార్టీలు ప్రచారం నిర్వహిస్తున్నాయి.

ఆరు జిల్లాల పరిధిలో 22,493 మంది ఓటర్లు ఉన్నారు. ఈనెల 27వ తేదీ ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనున్నది. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు అంటే మంగళవారం సాయంత్రం నాలుగు గంటలతో ప్రచారం ముగియనున్నది. జిల్లా కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలు నాలుగు రోజుల క్రితమే చేరాయి. పోలింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తిచేయడంతోపాటు సోమవారం ర్యాండమైజేషన్ నిర్వహించారు. బుధవారం సాయంత్రానికికల్లా సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లుచేశారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు పోలీసుల బందోబస్తు ఏర్పాటుచేశారు. ఓట్ల లెక్కింపు వచ్చే నెల మూడో తేదీన జరగనున్నది.

అక్రమ నిర్మాణం తొలగింపులో హై డ్రామా

... 5వ పేజీ తరువాయి

అక్కడకు వచ్చారు. శెట్టి సత్యవతికి చెందిన భవనంలో రెండు షాపులు కొనుగోలు చేశామని, ఆమెకు సంబంధించిన మిగిలిన భవనాన్ని వదిలేసి, తమ భవనాన్ని మాత్రమే కూల్చి వేయడం అన్యాయమని వైసీపీ నాయకుడు కర్రి శ్రీను, ఆయన సోదరుడు సత్యనారాయణ అభ్యంతరం తెలిపారు. అయినప్పటికీ హైకోర్టు ఆదేశాలు వున్నాయంటూ ఉదయం 8.50 గంటలకు కూల్చివేత పనులు ప్రారంభించారు. డ్రిల్లింగ్ మిషన్‌తో రెండున్నర గంటల్లో పైఅంతస్థులోని శ్లాబ్, రెండు దుకాణాల గోడలు, ప్రహరీ గోడ పడగొట్టారు. ఇంతలో కూల్చి వేత పనులు ఆపాలని హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు రావడంతో తహసీల్దార్ పనులు ఆపేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేశ్ మాట్లాడుతూ, స్పీకర్ అయ్యన్నపాత్రుడు వైసీపీ నాయకులపై కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇదే తరహాలో ఇటీవల గచ్చపువీధిలో వైసీపీ నాయకుడు చిటికెల కరుణాకరావు భవనాన్ని కూల్చి వేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలే తప్ప ఇటువంటి చిల్లర పనులు చేయడం సరికదని అన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న వ్యాన్: ఇద్దరికి తీవ్రగాయాలు

కొత్తూరు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి పట్టణంలోని శారదా నది బ్రిడ్జిపై ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని వ్యాను ఢీకొన్న సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ట్రాఫిక్ సీఐ ఎం.వెంకటనారాయణ తెలిపిన వివరాలివి. కొత్తూరు కాలేజీ జంక్షన్ నుంచి అనకాపల్లికి వస్తున్న వ్యాన్.. శారదా బ్రిడ్జిపై ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో సంపతిపురం పంచాయతీ తమ్మయ్యపేట గ్రామానికి చెందిన భరణికాన పృథ్వి, అనిల్‌కుమార్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికుల సహాయంతో వారిని ఎన్‌టీఆర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వ్యానును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తున్నామని సీఐ చెప్పారు.

క్రైం... crime news

ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ మృతి

గొలుగొండ, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి తాళలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఓ మహిళ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందినట్టు ఎస్ఐ రామారావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని గొలుగొండ గ్రామ పంచాయతీ కొత్తజోగంపేట గ్రామానికి చెందిన గాదె నాగసత్యవతి(40) అనే వివాహిత ఈ నెల 19వ తేదీన కడుపునొప్పి తాళలేక గడ్డి మందు తాగింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందింది.ఆమె భర్త గోవింద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

తోటాడ జంక్షన్‌లో గుర్తు తెలియని వృద్ధుడి మృతి

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారిపై తోటాడ జంక్షన్ సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడు. పోలీసులకు అందిన సమాచారం మేరకు పట్టణ ఎస్ఐ అల్లు వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. చనిపోయిన వ్యక్తికి 60 నుంచి 65 ఏళ్ల వయసు వుంటుందని, సంఘటనా స్థలంలో ఆస్పత్రి బెడ్‌షీట్ తప్ప మరే ఆధారాలు లభించలేదన్నారు. అనారోగ్యంతో మృతిచెంది వుంటాడని, మృతదేహాన్ని ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించామన్నారు. ఇతనిని ఎవరైనా గుర్తిస్తే పట్టణ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

నన్ను చంపేయమనండి...లేకపోతే నేనే చంపేస్తా

- స్పీకర్ అయ్యన్నపాత్రుడును ఉద్దేశించి వైసీపీ నేత కర్రి శ్రీనివాసరావు అభ్యంతరకర వ్యాఖ్యలు



కర్రి శ్రీనివాసరావు

నర్సీపట్నం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): 'నా కుటుంబాన్ని ఎందుకు బాధ పెడతారు...నన్ను చంపేయమనండి, లేదంటే నేనే ఆయన్ని చంపేస్తాను..' అంటూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును ఉద్దేశించి వైసీపీ నాయకుడు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు అభ్యంతకర వ్యాఖ్యలు చేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం శారదా నగర్‌లో కర్రి శ్రీనివాసరావు సోదరుడు సత్యనారాయణ ప్రభుత్వ స్థలంలో భవనం నిర్మించారని రెవెన్యూ అధికారులు సోమవారం తొలగింపు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము ఎవరి వద్ద కొన్నామో...ఆమె భవనాన్ని ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. ఆ భవనాన్ని కూల్చేసి, తరువాత తమ భవనం వద్దకు రావాలన్నారు. స్పీకర్ కుర్చీలో కూర్చుని మాట్లాడడం కాదు...దమ్ముంటే ఇక్కడకు వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు. తనపై కక్షతో తన కుటుంబాన్ని రోడ్డు మీదకు లాగాలని చూస్తున్నారని ఆరోపించారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	65.00
లైవ్ ధర	85.00
విత్ స్కిన్	140.00
స్కిన్ లెస్	150.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	470
విజయనగరం	474
శ్రీకాకుళం	474